మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 45 బుధవారం 16 - 07 - 2025 పేజీలు: 8 వెల: 4

## కేంద్ర ఎన్నికల సంఘంతో టీడీపీ బృందం సమావేశం



5లో..

# జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించింది

- ☐ వైద్యరంగంలో సంస్కరణలు తెచ్చాం
- ☐ యూపీహెచ్సీని కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించాం
- ☐ సంవత్సరంలో ఏడు కోట్ల 48 లక్షల ఓపీలు నమోదు అవుతున్నాయి
- ☐ మంత్రి సత్యకుమార్



మన గళం, విశాఖపట్నం : సీఎం చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో ఏపీలో వైద్యరంగంలో సంస్కరణలు తెచ్చామని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉద్ఘాటించారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ. 2 వందల కోట్లు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్న గత జగన్ ప్రభుత్వంలో కేవలం రూ.38 కోట్లు మాత్రమే మంజూరయ్యాయని చెప్పుకొచ్చారు. ఇవాళ(మంగళవారం) విశాఖపట్నం మెంటల్ హాస్పిటల్‌లోని ఏకడమిక్ బ్లాక్‌ను, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, కూటమి నేతలు, వైద్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. 2020లో నేషనల్ హెల్త్ అర్బన్ 15వ ఫైనాన్స్ కమిషన్ కింద 520 యూపీహెచ్సీలు మంజూరు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుత యూపీహెచ్సీని కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించామని తెలిపారు. విశాఖకి 48 యూపీహెచ్ఎల్‌లు మంజూరయ్యాయని వివరించారు. స్టేట్ క్యాన్సర్ సెంటర్ 2018లో మంజూరయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. సంవత్సరంలో ఏడు కోట్ల 48 లక్షల ఓపీలు నమోదు అవుతున్నాయని వెల్లడించారు. గత సంవత్సర కాలంగా 17శాతం ఐపీ సేవలు పెరిగాయని... 7శాతం డయగ్నోస్టిక్ టెస్టులు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలో ఓపీ, ఐపీ సేవలు భారీగా పెరిగాయని అన్నారు. సూపర్ స్పెషాలిటీలో 59శాతం వేకెన్సీలు ఉన్నాయని చెప్పారు. టెలి మానస్‌లో భాగంగా మానసిక కౌన్సెలింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు మంత్రి సత్యకుమార్ యాదవ్. గత జగన్ ప్రభుత్వం పేదల వైద్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో



2లో..




## ఇండిగో బంపర్ ఆఫర్

- రూ. 1,499 ధరకే విమాన ప్రయాణం...
- 'మాన్‌సూన్ సేల్'ను ప్రకటించిన ఇండిగో

మన గళం డెస్క్ :ఇండిగో ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికుల కోసం ప్రత్యేక 'మాన్‌సూన్ సేల్'ను ప్రకటించింది. ఈ సేల్ జూలై 15 నుండి జూలై 18 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ఆఫర్ కింద కొనుగోలు చేసిన టిక్కెట్లపై జూలై 22 నుంచి సెప్టెంబర్ 21 మధ్య ప్రయాణించవచ్చు.

2 లో..

## కాలిఫోర్నియాలో ల్యాండ్ అయిన శుభాంశు శుక్లా!



- శుభాంశుతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక
- 22 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత భూమిపైకి చేరిన నౌక

మన గళం, న్యూఢిల్లీ : భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకున్నారు. వీరు అంతరిక్షంలో 18 రోజులు గడిపిన అనంతరం 22 గంటల సుదీర్ఘ ప్రయాణం చేసి భూమిపై దిగారు. కాలిఫోర్నియా సమీపంలోని

2లో..



## భూసేకరణను అడ్డుకోవాలని జగన్‌కు వినతి

మన గళం, నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన

2 లో..

## హెచ్చరికలు ఫస్ట్.. పెనాల్టీలు నెక్స్ట్

- ☐ నేరాలు జరిగాక కట్టడి చేయడమే కాదు.. జరగకుండా చూసుకోవాలి
- ☐ ప్రమాదాలు జరిగాక స్పందించడం కాదు.. ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలి
- ☐ ఆర్టీజీఎస్ డేటానే అన్నింటికీ మూలం : సీఎం చంద్రబాబు స్పష్టం


మన గళం, అమరావతి : ఆర్టీజీఎస్ పనితీరుపై వాట్సాప్ గవర్నెన్స్, డేటా లేక్, డేటా అనుసంధానం వంటి అంశాలపై సమీక్షించి చర్చించారు. ఈ సందర్భంగా అనుమానితులను గుర్తించే ఫేషియల్ రికగ్నేషన్ వ్యవస్థ పని తీరు మీద అధికారులు డెమో ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "నేరగాళ్ల భరతం పట్టేందుకు టెక్నాలజీని వినియోగించుకోవడం మంచిదే. అయితే నేరం జరిగిన తర్వాత వారిని ట్రేస్ చేసి.. ఆ తర్వాత వారికి శిక్షలు పడేలా చేయడంతో

2 లో..



## నిమిషకు తాత్కాలిక ఉరట

- అమలు చేయాల్సిన మరణశిక్షను వాయిదా వేసిన యెమెన్



మన గళం డెస్క్ : నిమిష ప్రియ మరణ శిక్షను యెమెన్ అధికారులు వాయిదా వేశారు. తనను వేధిస్తున్న వ్యక్తిని హత్య చేసినందుకు గాను కేరళకు చెందిన ఈ నర్సుకు యెమెన్ అధికారులు ఉరిశిక్ష విధించారు. రేపు ఈ శిక్షను అమలు చేయాల్సి ఉండగా, భారత అధికారులు యెమెన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతు న్నారు. ఈ నేపథ్యంలో

2 లో..

## రైల్వే సిబ్బంది పర్యవేక్షణ లోపంపై విమర్శలు



మన గళం, తిరుపతి : తాజాగా తిరుపతి రైల్వే యార్డులో జరిగిన భారీ అగ్నిప్రమాదం కలవరపెట్టింది. హిసార్- తిరుపతి ఎక్స్‌ప్రెస్ (04717) యార్డ్ నుంచి పిట్‌లైన్‌కి వెళ్తున్న క్రమంలో జనరల్ బోగీలో అకస్మాతుగా మంటలు చెలరేగడంతో స్థానికులు, ప్రయాణికులు, అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆలస్యంగా అగ్నిమాపక వాహనం: హిసార్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ (04717) సోమవారం ఉదయం 9:15 గంటలకు తిరుపతికి చేరుకోవాల్సి ఉండగా 11:52 గంటలకు అంటే 2:37 గంటలు ఆలస్యంగా వచ్చింది. అనంతరం స్టేషన్

2 లో..

## నేను ప్రమాణం చేస్తా... పేర్ని నాని కూడా చేస్తారా?

- పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్



మన గళం, అమరావతి : మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పేర్ని నానిపై కూటమి మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో పేర్ని నాని రవాణా శాఖ మంత్రిగా, కొడాలి నాని పౌరసరఫరాల శాఖ మంత్రిగా భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అమాయకుల పేర్ల మీద కోట్ల రూపాయలు దండుకున్నారని

2 లో..



## శుభాన్షు శుక్లాను అభినందించిన ప్రధాని మోదీ!

మన గళం, న్యూఢిల్లీ : అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని

2లో..

# ఇండిగో బంపర్ ఆఫర్

ఈ మాన్‌సూన్ సేల్‌లో భాగంగా, దేశీయ విమానయాన టిక్కెట్లు రూ. 1,499 నుండి ప్రారంభమవుతుండగా, అంతర్జాతీయ విమానయాన టిక్కెట్లు రూ. 4,399 నుండి లభిస్తాయి. ఇండిగో ఈ ఆఫర్‌ను ప్రయా ణికులకు తక్కువ ధరలలో తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఒక సువర్ణావకాశంగా ప్రకటించింది. టిక్కెట్లతో పాటు, ఇండిగో అనేక ఇతర ఆకర్షణీయమైన ఆఫర్లను కూడా అందించింది. ప్రయాణికులు అదనపు లెగ్‌రూమ్ మరియు సౌకర్యం కోసం 'ఇండిగో స్ట్రెచ్'ను రూ. 9,999 నుండి అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఇది సుదీర్ఘ ప్రయాణాలలో ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుంది. ఇంకా, డొమెస్టిక్ మరియు అంతర్జాతీయ ప్రయాణాలకు ప్రీ-పెయిడ్ అదనపు లగేజీపై 50 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. ఎంపిక చేసిన మార్గాల్లో 'ఫాస్ట్ ఫార్వర్డ్' సేవపై 50 శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. ప్రయాణికులు తమకు నచ్చిన సీటును రూ. 99 (అదనంగా) నుంచి ఎంచుకునే అవకాశం కూడా ఉంది. దేశీయ విమానాల్లో అదనపు లెగ్‌రూమ్ కలిగిన ఎక్స్‌ఎల్ సీట్లు రూ. 500 (అదనంగా) నుంచి అందుబాటులో ఉన్నాయి. ప్రయాణ ప్రణాళికలలో మార్పులు సంభవించినట్లయితే, 'జీరో క్యాన్సిలేషన్ ప్లాన్'ను రూ. 299 నుంచి కొనుగోలు చేయవచ్చు, ఇది ప్రయాణికులకు రద్దు ఛార్జీల నుంచి ఉపశమనం కల్పిస్తుంది. అదనంగా, ఎంపిక చేసిన దేశీయ మరియు అంతర్జాతీయ మార్గాల్లో '6% ప్రైమ్' మరియు ఈ ఆఫర్లు ఇండిగో వెబ్‌సైట్, మొబైల్ యాప్, ఎయిర్‌పోర్ట్ టిక్కెట్ కార్యాలయాలు మరియు కాల్ సెంటర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చు. ఇండిగో ఈ మాన్‌సూన్ సేల్‌తో ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో కూడిన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## కాలిఫోర్నియాలో ల్యాండ్ అయిన శుభాంశు శుక్లా!




సముద్రంలో నలుగురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక దిగింది. వారిని ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు వారు భూమిని చేరారు. జూన్ 25న అంతరిక్షంలోకి వెళ్లిన శుభాంశు బృందం అక్కడ పలు కీలక పరిశోధనలు నిర్వహించింది. ఈ 18 రోజుల్లో వీరు దాదాపు 96.5 లక్షల కిలోమీటర్లు ప్రయాణించారు. శుభాంశు శుక్లా 60కి పైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. అంతరిక్షంలో ఉన్న సమయంలో ఈ బృందం 230 సూర్యోదయాలను చూసింది.

## నిమిషకు తాత్కాలిక ఉరట

ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ వర్గాలు వెల్లడించాయి. నిమిష ప్రియ ఉరిశిక్షను ఆపడానికి భారత ప్రభుత్వం తన పరిధిలో సంప్రదింపులు జరిపింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం నిమిష కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందిస్తోంది. మృతుడి కుటుంబంతో నిమిష ప్రియ కుటుంబం చర్చల కోసం మరింత గడువు కావాలని భారత్ బలంగా కోరింది. ఈ నేపథ్యంలో చివరి నిమిషంలో మరణశిక్ష అమలు వాయిదా పడింది. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్ని విధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. నిమిష కుటుంబం, బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరిపినట్లు తెలిపింది. ఈ క్రమంలోనే మరణశిక్ష వాయిదా పడినట్లు పేర్కొంది.

## శుభాన్షు శుక్లాను అభినందించిన ప్రధాని మోదీ!




మొదటిపేజీ తరువాయి సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా శుభాన్షు శుక్లా కొత్త చరిత్ర సృష్టించాడు. తన అంకితభావం, ధైర్యం మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను నిజం చేశారు. ఇది భారత మానవ అంతరిక్ష విమాన మిషన్ - గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రధాని ఎక్స్ వేదికగా తన అధికారిక అకౌంట్‌లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాన్షు శుక్లాను అభినందిస్తూ.. "చారిత్రాత్మక మిషన్ నుండి భూమికి తిరిగి వస్తున్న గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను యావత్ దేశంతో పాటు నేను స్వాగతిస్తున్నాను. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా, ఆయన తన అంకితభావం, ధైర్యం మరియు మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను ప్రేరేపించారు. ఇది మన స్వంత మానవ అంతరిక్ష విమాన మిషన్ - గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుంది" అని అన్నారు.

# జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించింది

నాలుగు సంవత్సరాలు ఎలాంటి నిర్మాణాలు చేయలేదని విమర్శించారు. జగన్ హయాంలో ఆరోగ్య రంగం పూర్తిగా క్షీణించిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వంలో భూమిని ఆక్రమించి పార్టీ ఆఫీసులు నిర్మించుకున్నారని.. కానీ పేదల కోసం ఎలాంటి ఆస్పత్రి నిర్మాణాలు చేపట్టలేదని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వానికి కేంద్రం సహాయం చేసినప్పటికీ ఆస్పత్రుల కోసం చర్యలు తీసుకోలేదని.. కానీ వారి సొంతంగా నివాసం ఉండటానికి రుషికొండలో పెద్ద ప్యాలెస్ కట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఏపీలో జగన్ ప్రభుత్వ విధానం వల్ల సైకాలజిస్ట్‌ల కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో జగన్ పరామర్శల యాత్రల పేరుతో దండయాత్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏపీలో జగన్ వికృతమైన చేష్టలు చేస్తున్నారని ఎద్దేవా



చేశారు. సొంత కార్యకర్తల ప్రాణాలను పణంగా పెట్టి దాడులను ప్రోత్సహిస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హెచ్చరికలు ఫస్ట్.. పెనాల్టీలు నెక్స్ట్

పాటు.. అసలు నేరాలు జరగకుండానే చూడాలి. ముందుగానే అనుమానితులను గుర్తించాలి. వారి కదలికలను ట్రేస్ చేయాలి. వారు ఏ తరహా నేరాలకు పాల్పడ్డారనే అంశాన్ని కూడా డేటా బేస్ లో పెట్టుకోవాలి. వారి కదలికలను గుర్తించి అలెర్ట్ అయితే చాలా వరకు నేరాలను కట్టడి చేయవచ్చు. రౌడీ షీటర్లు, క్రిమినల్స్‌కు వారి నేరాలను బట్టి డేటాలో కలర్ కోడింగ్ ఇవ్వాలి. అలాగే కొన్ని ప్రమాదాలను ముందుగా గుర్తించగలిగితే.. వాటిని ముందు గానే నివారించవచ్చు. ఈ మేరకు ఆర్టీజీఎస్ పని తీరు మెరుగుపడాలి అన్నారు.

**- హెచ్చరికలు ఫస్ట్.. పెనాల్టీలు నెక్స్ట్..**

"రాష్ట్రంలోని అన్ని సీసీ కెమెరాలను అనుసంధానం చెయ్యాలని ట్రాఫిక్ మేనేజ్మెంట్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ వంటిది జరగ్గకుండా చూసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే చలానాలు విధించకుండా.. సిగ్నల్ జంప్ చేస్తున్న వాహనాల ఫొటోలను ముందుగా వారికి పంపాలి. అలా రెండు మూడుసార్లు చూసి.. వారిలో మార్పు రాకుంటే అప్పుడు చలానాలు విధించాలి. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు కూడా సైబర్ నేరాలకు బలి అవుతున్నారు. దర్యాప్తు సంస్థలు వస్తున్నాయని ఫేక్ కాల్స్ వస్తే భయపడిపోతున్నారు. అప్పులు చేసి మరీ కోట్లాది రూపాయలు ఇచ్చేస్తున్నారు. అలాగే ఓటీపీల ద్వారా జరిగే సైబర్ మోసాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.

**- ఆర్టీజీఎస్ డేటానే అన్నింటికీ మూలం..**

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవలతో పాటు%ఔ% మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. అన్ని రకాల సర్టిఫికెట్లు ఆన్ లైన్ లో తీసుకోవడమే కాకుండా.. ఎప్పుడు కావాలంటే అప్పుడు వాటిని డౌన్ లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించబోతున్నాం. టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నాం. అయితే ఇక్కడితో ఆగిపోకూడదు. టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడం ఎంత ముఖ్యమో.. వారికి అర్థమయ్యేలా చెప్పడం కూడా అంతే ముఖ్యం. వాటిని ఎలా ఉపయోగించాలో విడమరిచి చెప్పాలి. అవసరమైతే.. వాట్సాప్ గవర్నెన్స్ సేవలతో పాటు.. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వం అందించే ఇతర సేవలను ఎలా వినియోగించుకోవాలనే అంశాన్ని వివరిస్తూ చిన్న చిన్న వీడియోలు చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకుంటున్న వారికి ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? ఎదురైతే.. వాటి వివరాలు.. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యల పైనా.. నిరంతరం పని చేస్తూనే ఉండాలి. వాట్సాప్ గవర్నెన్స్ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా అన్ని శాఖలకు చెందిన రికార్డులను డిజిటలైజ్ చేయాలి. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా కాకుండా.. డిజిటలైజేషన్.. డేటా సేకరణ, డేటా అప్డేషన్ వంటి వాటి విషయాల్లో అన్ని శాఖలకు ఒకే రకమైన విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆర్టీజీఎస్ డేటానే అన్ని శాఖలకు ప్రామాణికంగా ఉండాలి. టెక్నాలజీ పరంగా జరుగుతున్న మార్పులను.. అమలు చేయాల్సిన అంశాలను ఆయా శాఖల్లో వివరించేందుకు ప్రత్యేకంగా ఓ అధికారిని నియమించే విధంగా ఆలోచన చేయాలన్నారు.

# రైల్వే సిబ్బంది పర్యవేక్షణ లోపంపై విమర్శలు

నుంచి యార్డుకు బయలుదేరింది. మధ్యాహ్నం 1:15 గంటల ప్రాంతంలో జనరల్ బోగీలో మంటలు చెలరేగడంతో సమీప ప్రజలు, రైల్వే అధికారులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారమిచ్చినా ఫలితం లేకపోయింది. అదే సమయంలో గాజులమండ్యం పారిశ్రామికవాడలో బాయిలర్ పేలడంతో సిబ్బంది అక్కడికి వెళ్లారు. దీంతో బోగీ పూర్తిగా కాలిపోయింది. వందేభారత్ రైలు పక్క నుంచే రాకపోకలు సాగించింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

లోకో పైలెట్ గుర్తించలేదు :స్టేషన్ నుంచి యార్డ్‌లోకి వస్తున్న క్రమంలో చివరిలో ఉన్న బోగీలో మంటలు రావడాన్ని ముందున్న లోకో పైలెట్ గమనించలేదు. తీవ్రస్థాయిలో చెలరేగాక సిబ్బంది సమాచారం అందించారు. స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, మేనేజర్ చిన్నప్పరెడ్డి, ఏఎస్పీ రవిమనోహరాచారి, డీఎస్ఆర్పీ హర్షిత, ఆర్పీఎఫ్ రేణిగుంట అదనపు సెక్యూరిటీ కమిషనర్ రాజుగోపాల్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య పరిశీలించారు. సాధారణంగా యార్డ్ ఉన్న ప్రాంతంలో ఆకతాయిలు, భిక్షాటన చేసేవారు సంచరిస్తుంటారు. ఆ సమయంలో భద్రతా సిబ్బంది పర్యవేక్షణ లోపంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆలస్యంగా రాయలసీమ ఎక్స్‌ప్రెస్: అగ్నిప్రమాద ఘటనతో రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగీ పాక్షికంగా దెబ్బతింది. దీంతో రైలును గ్యారేజ్‌కి తీసుకెళ్లి అదనంగా ఉన్న మరో జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి నుంచి 45 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది. తిరుపతి నుంచి హిసార్‌కు బయలుదేరిన రైలులో బోగీ అగ్నికి ఆహుతి కావడంతో ఆ స్థానంలో గ్యారేజ్‌లో అదనంగా ఉన్న జనరల్ బోగీను ఏర్పాటు చేశారు. రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేవు: యార్డ్‌లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంతో రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, అన్ని రైళ్లు యథావిధిగా రాకపోకలు సాగించాయని స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, మేనేజర్ చిన్నప్పరెడ్డి తెలిపారు. హిసార్-తిరుపతి స్పెషల్(04717)రైలులోని ఖాళీ బోగీని స్టెబ్లింగ్ యార్డ్‌లోకి తీసుకెళ్తుండగా మంటలు చెలరేగాయని చెప్పారు. రైలు బోగీలో మంటల కారణంగా ఇతర రైలు సేవలకు ఎటువంటి అంతరాయం కలగలేదని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఘటనతో తిరుపతి రైల్వేస్టేషన్‌కు వచ్చి/వెళ్లే రైళ్లకు ఎలాంటి అంతరాయం లేదని తెలిపారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతమవ్వకుండా చర్యలు చేపడతామని రైల్వే అధికారులు వివరించారు.

# నేను ప్రమాణం చేస్తా... పేర్ని నాని కూడా చేస్తారా?

అన్నారు. పైగా నేను ఇసుక అక్రమాలకు పాల్పడ్డానంటూ ఆరోపణలు చేస్తున్నారని, దీనిపై ప్రమాణం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, మరి పేర్ని నాని కూడా ప్రమాణం చేసేందుకు సిద్ధమేనా అని కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. చివరికి కులాల మధ్య, కుటుంబాల మధ్య చిచ్చు పెట్టే స్థాయికి పేర్ని నాని దిగజారారని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచేందుకు దొంగ పట్టాలు పంపిణీ చేసింది ఎవరు? అని నిలదీశారు. పేర్ని నాని బందరుకే కాదు... మన రాష్ట్రానికే పెద్ద పిచ్చోడు అంటూ ఎద్దేవా చేశారు.

# భూసేకరణను అడ్డుకోవాలని జగన్‌కు వినతి

హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. రెండు మూడు నెలలుగా ఈ భూముల గురించి రైతులు పోరాడుతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండే భూములు వారి నుంచి లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. రైతులు తమ గోడు జగన్ గారిని కలిసి చెప్పుకున్నారు. ఇండోసోల్ కంపెనీకి మా ప్రభుత్వ హయాంలో మరో చోట భూములు కేటాయించాం. కానీ మేం కేటాయించిన చోట కాకుండా, ఇండోసోల్ కంపెనీకి ఈ కూటమి ప్రభుత్వం కరేడు వద్ద భూములు కేటాయించింది. దీనిని మేం వ్యతిరేకిస్తాం అని జగన్ గారు చెప్పారు. ఇది అన్యాయమన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడాన్ని



ఆయన తీవ్రంగా ఖండించారు. సారవంతమైన భూములు రైతులకే చెందాలి కానీ, ఇలాంటి భూములు ఇవ్వకూడదన్నారు. సాగుకు నిరుపయోగం అయిన భూములు ఇస్తే ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ గారు చెప్పారు" అని వివరించారు.

## నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

మనగళం, కర్నూలు సిటీ: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. కర్నూలులో నగరంలోని భాష్యం పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమానికి ఎంపీ హాజరయ్యారు. విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కలిపించేందుకు అన్ని తరగతులకు ఎస్.పీ.ఎల్, ఏ.ఎస్.పి.ఎల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు.. ఈ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు తల్లితండ్రుల సమక్షంలో పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించారు. 9వ తరగతి చదువుతున్న ఎంపీ నాగరాజు కుమార్తె రిషిత ఎస్.పి.ఎల్ ఎన్నికలో విజయం సాధించారు. తండి స్థానంలో కుమార్తె రిషితను ఎంపీ సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు సమాజం అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రావణ్, ప్రైమరీ ప్రిన్సిపాల్ మాధవి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.




## వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు


– కమిషనర్ పి.విశ్వనాథ

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వెంకటరమణ కాలనీ, బిర్లా కాంపౌండ్, సి.క్యాంపు ప్రాంతాల్లో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. అలాగే పాతనగరం చిదంబరావు వీధిలో శిథిలావస్థకు చేరిన అమీర్‌మియ్య భవనాన్ని పరిశీలించారు. అంతకు ముందు శ్రీరామ్ నగర్, దేవనగర్, గాయత్రీ ఎస్టేట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా రహదారులపై ట్రాఫిక్ ఏర్పడకుండా, వీధి వ్యాపారులు వెండింగ్ జోన్లలో వ్యాపారం చేసుకోవచ్చని చెప్పారు. పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, బిల్డింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారుడు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను కలిసిన ఐఎన్ టీయూసీ నాయకులు



మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ ను మంగళవారం ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న నాయకులు కలిశారు. బతుకన్న మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ గారిని ఐ ఎన్ టి యు సి యూనియన్ వీధి దీపాలు మరమ్మతులు చేసే నగరపాలక కాంట్రాక్ట్ ఉద్యోగులతో కలిసి వారి యొక్క సమస్యల కోసము మున్సిపల్ కమిషనర్ గారిని కలవడం జరిగిందని దీనికి గాను మున్సిపల్ కమిషనర్ గారు మీ సమస్యలు నేను చర్చిస్తా మీ జీతాల విషయం తెలుసుకుంటా నాలుగు నెలలు జీతాలు ఎందుకు ఇవ్వడం లేదు అనే దాని గురించి తెలుసుకొని చెబుతా అని అన్నారు. దీనికి గాను ఎంప్లాయిస్ అంతా సంతోష పడుతూ మా న్యాయమైన కోరికలు త్వరలోనే పరిష్కరించండి అని కమిషనర్ గారికి విన్నవించుకోవడం జరిగింది. కమిషనర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షుడు ఆర్ ప్రతాప్, మున్సిపాల్ ఎంప్లాయిస్ తరఫున ఆర్ సురేష్ మొదలగు కార్మికులు కలవడం జరిగింది.

# ఆన్ లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**= ఫేక్ అపాయింట్మెంట్ లేటర్లతో మోసాలకు పాల్పడుతున్న కేటుగాళ్లు = జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్**



మనగళం, కర్నూలు క్రైం: ఆన్ లైన్ మోసాలు మితిమీరాయని, యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ సూచించారు. నిరుద్యోగులను టార్గెట్ చేస్తూ కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. నకిలీ కంపెనీలు, ఫేక్ నోటిఫికేషన్లు, జాతీయ/అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల పేరిట మోసగాళ్ళు డబ్బులు వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. యువత అధిక ఆదాయం ఆశ , విదేశీ అవకాశాల వస్తున్నాయని మోసానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లను మాత్రమే అధికారిక వెబ్‌సైట్లలో పరిశీలించాలి. ఇంటర్వ్యూ లేకుండా నేరుగా ఉద్యోగం ఇస్తామంటే అనుమానించాలి. వ్యక్తిగత సమాచారం/బ్యాంక్ డీటెయిల్స్ ను ఎవరికీ పంపకూడదుని ఎస్పీ వివరించారు.

నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల పేరిట మోసాలు

యూపీఎస్, ఎస్ఎస్సీ, ఆర్ఆర్ బీ, ఏపీపీఎస్సీ వంటి సంస్థల పేరు తో ఫేక్ అపాయింట్మెంట్ లెటర్లు రూపొందిస్తూ మోసం చేస్తున్నారు. "ఒక్కసారి ఫీజు చెల్లిస్తే ఉద్యోగం ఖాయం" అనే నకిలీ వెబ్‌సైట్లు/డొమెయిన్‌లు ఉపయోగించడం. ఐటీ కంపెనీలు, దుబాయ్, కెనడా, సింగపూర్ వంటి దేశాల్లో ఉద్యోగాలు ఉన్నాయని చెబుతూ మభ్యపెట్టడం. ప్రాసెసింగ్ ఫీజు, వీసా ఛార్జీలు పేరిట పెద్ద మొత్తంలో డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నారు. జాబ్ అప్లికేషన్ పేరిట వ్యక్తిగత డేటా తీసుకొని అక్రమంగా ఉపయోగించడం, బ్యాంక్ డీటెయిల్స్, ఓటీపీ, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ సమాచారం అపహరించి మోసగించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇంటర్వ్యూ లేకుండా, నేరుగా ఆఫర్ లెటర్ పంపిస్తూ నిరుద్యోగులను కేటుగాళ్లు మోసగిస్తున్నారని, యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

జిల్లాలో ఇటీవల నమోదైన సంఘటనలు:

ఓ డిగ్రీ విద్యార్థినిని "రిలయన్స్ హెచ్ ఆర్ డిపార్ట్‌మెంట్" అని చెప్పి రూ. 15 వేలు తీసుకొని మోసానికి గురి చేశారు. అదేవిధంగా ఓ యువకుడు "కెనడా లో ఉద్యోగం" అనే పేరుతో రూ. 85 వేలు వీసా ఫీజు చెల్లించి మోసపోయాడు. "ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు" అంటూ నకిలీ ఫారంలు పంపించి డబ్బులు వసూలు చేశారు. ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (15.07.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ ఆరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## ప్రపంచానికి సర్జరీ ని పరిచయం చేసిన సుశ్రుతుడు



మనగళం, కర్నూలు సిటీ: ప్రపంచానికి సర్జరీ ని పరిచయం చేసింది మన దేశ ప్రాచీన వైద్యుడు సుశ్రుతుడు అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.చిట్టి నరసమ్మ అన్నారు. మంగళవారం ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ దినోత్సవం సందర్భంగా మెడికల్ కాలేజీ ఆవరణలోని సుశ్రుతుడు విగ్రహానికి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాళ్లతో కలిసి పూలమల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ క్రీ.పూ.600 సంవత్సరాల క్రితమే సింధూ నాగరికత ప్రాంతంలో సుశ్రుతుడు సర్జరీలు చేశారని, అప్పట్లోనే ప్లాస్టిక్ సర్జరీలు సైతం చేశాడని తెలిపారు. పాస్టిక్ సర్జరీ హెచ్.ఓ.డి డా . మంజుల బాయి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయంలో ప్రపంచ ప్లాస్టిక్ సర్జరీ డే జూలై 15 ని ప్రకటించిందని గుర్తు చేశారు. తల వెంట్రుకల ప్రాంతం నుంచి అరికాలు వరకు ప్లాస్టిక్ సర్జరీ విభాగము సేవలందిస్తోందన్నారు. వైష్ణవి నర్సింగ్ హోమ్ సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ భానుమూర్తి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సర్జరీ వార్డులో రోగులకు స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రకాష్, ప్రొఫెసర్ డా.రాజా రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ సాయి సుధీర్, డా.హరిచరణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు డా. విజయ్ చంద్రమౌళి, డా. సింధు ప్రియాంకా, డా.పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (14.07.2025) కార్యనిర్వహణాధికారి అన్నిశాఖాధిపతులు, విభాగాల పర్యవేక్షకులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవలసిన ఆయా చర్యలపై చర్చించేందుకు జరిపిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారివారు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రసాదాలను భక్తులు ఎంతో పవిత్ర భావంతో స్వీకరిస్తారని, కావున ప్రసాదాల తయారీని సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. ముఖ్యంగా ప్రతీరోజు ఉండే ఆయా ప్రసాదాలన్నీ కూడా రుచికరంగా ఉండేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఆయా ప్రసాదాల తయారీలో ఆమోదింపబడిన దిట్టాన్ని అనుసరించాలన్నారు. అదేవిధంగా దేవస్థానం కొనుగోలు చేసే సరుకులన్నీ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. ఇంకా వారు మాట్లాడుతూ అన్నప్రసాదాలలోని వంటకాలన్నీ కూడా రుచికరంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వంటకాలలో వాడే కూరగాయలన్నీ కూడా తాజాగా ఉండాలన్నారు. అన్నప్రసాదవితరణ కూడా నిర్దిష్టమైన పద్ధతిలో ఉండాలన్నారు. ముఖ్యంగా వండిన ప్రతి వంటకం ప్రసాదాలు స్వీకరించే ప్రతి భక్తుడికి అందేవిధంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అన్నప్రసాదవితరణలో సమయపాలన పాటించడం కూడా తప్పనిసరి అన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంత్రం వేళలో అల్పాహారాన్ని ఎటువంటి కాలతీతంకాకుండా భక్తులకు అందిస్తుండాలన్నారు. అన్నప్రసాదవితరణ సమయంలో ప్రతి హాలును కూడా సిబ్బంది ఒకరు పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ఆయా ప్రదేశాలలో చెత్తాచెదారాలను ఎప్పటికప్పుడు తొలగించేవిధంగా సంబంధిత పర్యవేక్షక సిబ్బంది చర్యలు చేపడుతుండాలన్నారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రధానవీధులు, ప్రధానకూడళ్ళు, దేవస్థాన సత్రాలు, కాటేజీలు మొదలైనచోట్ల పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు జరుగుతుండాలన్నారు. అలాగే క్షేత్రపరిధిలోనూ, క్యూకాంప్లెక్సులో గల అన్ని శౌచాలయాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. అన్ని శౌచాలయాలకు కూడా నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు. క్షేత్రసుందరీకరణలో భాగంగా అవకాశం ఉన్నచోట్ల ల్యాండ్ స్కేపింగ్ గార్డెనింగ్ అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి. మురళీబాలకృష్ణ, ఎం. నరసింహారెడ్డి, అన్ని శాఖల సహాయ కార్యనిర్వహణాధికారులు, విభాగాల పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు



మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (14.07.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాధికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు.. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా. సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో ఉపప్రధానార్చకులు, అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (14.07.2025) శ్రీ మురళీమోహనశర్మ మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే భక్తిరంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భక్తిరంజని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శరణు సిద్ధివినాయక, లింగాష్టకం, బిల్వాష్టకం, శివతాండవస్తోత్రం, కాలభైరవాష్టకం మరియు పలు శివకీర్తనలను పూజ శర్వాణి, నిఖిల, సహస్ర, అనిరుధ్, తన్మయిశ్రీ, తదితరులు ఆలాపించనున్నారు. ఈ కార్యక్రమానికి వీణ సహకారాన్ని డా. సరిత, సంయుక్త, కీబోర్డు సహకారాన్ని అర్జున్, వయోలిన్ సహకారాన్ని రాము, తబల సహకారాన్ని అనిల్ మృదంగ సహకారాన్ని హరికృష్ణ అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు సంప్రదాయ నిర్వహించబడుతున్నాయి.

# వాహనాల తనిఖీలు37,90,000 నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు:




మన గళం, డోన్, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, రూరల్ సిఐ రాకేష్, ఎస్సైలు శరత్ కుమార్ రెడ్డి, మమత లు వారి సిబ్బందితో మంగళవారంరోజు తెల్లవారుజామున మ్యాక్స్ ఫోర్ హెూటల్ దగ్గర వాహనాలను సాధారణ తనిఖీలు చేస్తుండగా ఓ ప్రైవేటు ట్రావెల్స్ ఇంటర్సిటీ బస్సులో నంద్యాల పట్టణానికి చెందిన షేక్ అన్వర్ అనే వ్యక్తి 37,90,000/- అనధికార నగదు తరలిస్తున్నాడని గుర్తించి నగలను సీజ్ చేయడం జరిగిందని, సరైన ధ్రువపత్రాలు చూపించి నగదు విడిపించుకుని ఎడల ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కి నగదును అప్ప చెప్తామని సిఐ ఇంతియాజ్ బాషా తెలిపారు.

# రోడ్లను బాగుచేయించండి



మనగళం, సి. బేలగల్: గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని,బాగు చేయించాలని సి.బేలగల్ మండలం బీజేపీ నాయకుడు వేల్పులగోపాల్ అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీఓ రమణమ్మకు వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో ప్రధాన రహదారులను సైతం బాగు చేయించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవన్న, రత్నం, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలి

మనగళం, వెల్దుర్తి: వెల్దుర్తిలో ఉన్న చిన్న వ్యాపారస్తులకు సుంకం రద్దు చేయాలని సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు మాధవస్వామి డిమాండ్ చేశారు. చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు. అనిల్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నాచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు జీవనోపాధి కోసం తోపుడు బండ్లు, చికెన్ షాపులు, టీ స్టాళ్లు తదితర చిన్న షాపులు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఇలాంటి పేదలపై సుంకం రద్దు చేయాలన్నారు. మార్కెట్లో కనీస వసతులు కరువయ్యాయని, అధికారులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు శివ, చిన్నమాదులు, చిన్న వ్యాపారస్తులు నాయకులు సూరి, చికెన్ బాషా, వెంకటేశ్వర్లు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ

మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (15.07.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖ శాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాల తోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.


# ప్రతి విద్యార్థి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి




మన గళం, డోన్: డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన ప్రపంచ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందుబాటులో వున్న వృత్తి విద్య కోర్సులపై విద్యార్థులకు క్విజ్ పోటీలు, విద్యార్థి సమూహాలతో కూడిన రోల్ ప్లే నిర్వహించడం జరిగింది. ' మై ట్రేడ్ – మై డ్రీమ్ ' పేరుతో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, కేస్ స్టడీస్ మరియు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులతో ఏర్పాటు చేసిన కెరీర్పాత్ చార్ట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బాబు ,ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్ ప్రసాద రావు , ఒకేషనల్ ట్రైనర్లు మహేష్ (ఎలక్ట్రానిక్స్ ),అల్లీపీరా ( ఐటి ), మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# 18 న డీవైఎఫ్ఐ ఛలో ఢిల్లీ




మనగళం, నంద్యాల: కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 18న ఛలో ఢిల్లీ చేపట్టామని, యువత పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం పట్టణ కార్యదర్శి శివ పిలుపునిచ్చారు. ఈ మంగళవారం డీవైఎఫ్ఐ పట్టణ కార్యాలయంలో ఛలో ఢిల్లీ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు అనేకం ఇచ్చారని, అయితే అమలుకు నోచుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇస్తామన్న హామీని ముగిసిన అధ్యయమని కేంద్ర పెద్దలు మాట్లాడడం సమంజసం కాదన విమర్శించారు. తిరుపతిలో జరిగిన సభలో తిరుమల వెంకన్న సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐదు సంవత్సరాల హెూదా ఇస్తామన్న హామీని విస్మరించారన్నారు. ప్రత్యేక హెూదా ఇవ్వకపోవడానికి కేంద్రానికి ఉన్న అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. దొనకొండలో పారిశ్రామిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బలిదానం తో ఏర్పరుచుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగుగులు వేస్తుందని విమర్శించారు. కేంద్రం పై ఒత్తిడి తెచ్చి విభజన హామీలు అమలుకు సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 18న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాలో యువత పాల్గొని జయప్రదం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ సహాయ కార్యదర్శి సాయి, నాయకులు అంజి, రమణ, సుదర్శన్, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి నరసింహ స్వామి దేవస్థాన ప్రాకార నిర్మాణం పూర్తి అయితేనే...

## భక్తులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తాం ఎమ్మెల్యే కోట్ల



మన గళంబేతంచెర్ల మండల పరిధిలో ని ఆర్ఎస్ రంగాపురం గ్రామం శివారులో కొండలలో వెలసి ఉన్న శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం నకు ఈ రోజున డోను నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి స్వామి అమ్మవారిని దర్శనము చేసుకున్నారు.. దేవస్థానము నందు ప్రాకార నిర్మాణము దాదాపు మూడు సంవత్సరాల నుండి జరుగుతూ ఉండడం వల్ల భక్తులకు సరైన సౌకర్యాలు అనగా శుక్ర, శని వారాలలో వచ్చే అధిక భక్తులకు ప్రదక్షణ, క్యూ లైన్ నకు ఇబ్బంది అవుతున్నది అని ప్రాకార నిర్మాణము త్వరగా పూర్తి చేయాలని, పూర్తి నిర్మాణం చేయడం వల్లనే భక్తులకు సరైన సౌకర్యాలు ఏర్పడతాయి కాబట్టి త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బంది కి కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. దేవస్థానము నందు తాగునీటి కొరత ఉండడం దేవస్థానం కొండ ప్రాంతంలో ఉండడం వల్ల సరైన నీటి సౌకర్యం లేకపోవడం వల్ల ఆర్డబ్ల్యూఎస్ గోరకల్లు రిజర్వాయర్ వాటర్ దేవస్థానం అందించాలని ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి రామాంజనేయులు కోరగా, సదరు విషయం గురించి పంచాయతీరాజ్ మినిస్టర్ వారితో మరియు దేవాదాయ శాఖ మంత్రివర్యులతో మాట్లాడి అతి త్వరగా ఆ అంశము మీద తదుపరి చర్య తీసుకుంటానని తెలిపి ఉన్నారు. ఈ దేవస్థానము గ్రేడ్ వన్ స్థాయి నుండి



నేరుగా ఉప కమిషనర్ స్థాయికి వెళ్లడం వల్ల ఉప కమిషనర్ స్థాయి దేవాలయం నకు తగ్గట్టుగా ఇక్కడ పూర్తిస్థాయి సౌకర్యాలు ఇంకా కల్పించవలసి ఉన్నది.. అందుకొరకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఇంకా ఫండ్స్ మరియు వసతుల భవనాలు నిర్మాణం కొరకు ప్లాన్లు తయారు చేయించి నాలుగు ఐదు నెలల్లో ఇంకా మరిన్ని ఎక్కువ సౌకర్యాలు భక్తులకు కల్పిస్తామని తెలిపారు.

# నకిలీ విత్తనాలను అరికట్టండి

= నాణ్యమైన విత్తనాలు అందించాలి
= కొత్త వంగడాలు కనిపెట్టేందుకు కృషి చేయండి
= ఆర్గానిక్,స్వల్పకాలిక పంటలపై రైతులకు అవగాహన కల్పించండి
= నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు



మనగళం, నంద్యాల: దేశంలో నంద్యాల అంటేనే సీడ్ హబ్ అనే పేరుందని, అయితే కొందరు అక్రమార్కుల మూలంగా దేశంలో కల్తీ విత్తనాలు ఎక్కడ దొరికినా నంద్యాల మూలాలు ఉన్నాయనే పరిస్థితి ఏర్పడిందని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు ఆందోళన వ్యక్తం చేశారు. నాణ్యమైన విత్తనాలు అందించాలని, ఆర్గానిక్,స్వల్పకాలిక పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. నంద్యాల పట్టణంలోని నేషనల్ సీడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు.అక్కడ జరుగుతున్న విత్తన శుద్ధిని పరిశీలించారు. మేనేజర్ మోహన్ రాజుతో మాట్లాడి కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టాలన్నారు. రైతులు సైతం సహకారం అందించాలని కోరారు. నకిలీ విత్తనాలు ఏ ప్రాంతంలో విక్రయిస్తున్న అధికారులకు చేరవేయాలన్నారు. వ్యవసాయ అధికారులు అన్ని పరిశ్రమల్లో తనికీలు ముమ్మరం చేసి నకిలీ విత్తనాలు అరికట్టాలన్నారు. సాధారణ పంటలు వరి,ప్రతి,మిరప,కంది కాకుండా మిలెట్స్ పంటలపై రైతులకు ఆసక్తి కల్పించాలన్నారు.రాగులు, సొజ్జలు,కొర్రలు తదితర వాటిని పండించేవిధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రజలు అధికంగా మిలెట్స్ వంటకాలను ఆదరిస్తున్నారన్నారు. రైతులు ఇలాంటి పంటలపై దృష్టి పెడితే అనుకున్నదానికంటే మద్దతు ధర ఎక్కువగా వస్తుందని అన్నారు. అలాగే స్వల్ప కాలిక పంటలు 60,70 రోజుల్లో వచ్చే కొత్తిమిర, కరివేపాకు,ఆకు కూరలు,పందిరి పంటలు సొరకాయ, బీర, కాకర, చిక్కుడు, దొండ పంటలు పండిస్తే రైతులకు ఆదాయం ఎక్కువగా ఉంటుందన్నారు. పురుగుమందులు ఎక్కువగా చల్లకుండా సేంద్రీయ ఎరువులు వాడే విధంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. కొత్త వంగడాలు సృష్టించడంలో నంద్యాలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ,కొత్త వంగడాలు సృష్టించాలని కోరారు. ప్రధానంగా అధికారులు గ్రామాల్లో పర్యటించి భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎరువులు అధికంగా వేయకుండా సేంద్రీయ ఎరువులు వాడేవిధంగా రైతులను చైతన్య పరచాలని ఆయన కోరారు.



# లద్దగిరి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని లద్దగిరి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో ఏఈఓ బాలకృష్ణ మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది, సురేంద్రనాథ్, హిమ సుందరి ,భారతి, మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవకు సంబంధించి గ్రీవెన్స్ లేవైనా ఉంటే రైతు సేవ కేంద్రాల్లో ఇచ్చుకోవాల్సిందిగా తెలియజేశారు కంది వేయకుండా వెనుకబడిన రైతులకు చిరు సంచుల ద్వారా కంది విత్తనంలో రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నవని రైతులకు వివరించారు రైతు సేవా కేంద్రాల్లో రసాయనిక ఎరువులు అందుబాటులో ఉన్నవని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (15.07.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# భక్తులను బురిడీ కొట్టించిన కేటుగాడులి

– శ్రీశైలంలో పెరుగుతున్న దర్శనాల కేటుగాళ్లు

మనగళం శ్రీశైలం : త్రంలో దర్శనం చేయిస్తామని చెప్పి బురిడీ కొట్టించే కేటుగాళ్లు తాజాగా అధికమవుతున్నారు. సోమవారం శ్రీశైలం క్షేత్రంలో ఒక కేటుగాడు మహారాష్ట్రకు చెందిన వ్యక్తుల నుండి అభిషేకం పేరు చెప్పి రూ.15 వేలు కాజేసి వారికి మాత్రం రూ.150, రూ.300ల టికెట్లు తీసుకుని దర్శనానికి తీసుకెళ్లాడు. ఈ విషయాన్ని గర్భగుడిలో ఉండే ఏఈఓ గమనించి టికెట్లు చెక్ చేయగా ఈ కేటుగాడి విషయం బయటకు వచ్చింది. వెంటనే స్పందించిన ఆలయ అధికారులు భక్తుల నుండి జరిగిన విషయాన్ని తెలుసుకొని భక్తుల నుండి ఫిర్యాదు స్వీకరించి అతనిపై చర్యలు తీసుకునేలా పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నారు. విచారణ జరుపుతున్న ఆలయ అధికారులు

# సంపాదకీయం

కార్పొరేట్ల యుద్ధ లాభాలు

ఏడాదిన్నరకు పైగానే గాజాపై ఇజ్రాయిల్ విరుచుకుపడుతున్నది. ఇప్పటివరకు 85 వేల టన్నుల బాంబులతో ఆ ప్రాంతాన్ని శిథిలాల కుప్పగా మార్చింది. 18 నెలల కాలంలో గాజాపై ఇజ్రాయిల్ జారవిడిచిన బాంబులు హిరోషిమాపై వేసిన అణుబాంబు శక్తి కంటే ఆరు రెట్లు ఎక్కువ. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 56 వేల మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని గాజా హెల్త్ మినిస్ట్రీ ప్రకటించింది. లక్షలాది మందికి క్షతగాత్రులయ్యారు. గాజా జనాభాలో సగం మంది నిర్వాసితులయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో కూడా వెయ్యి మంది పాలస్తీనియన్లు మరణించారు. అక్రమ సెటిల్ మెంట్ కార్యకలాపాలు, హింస పెరిగాయి. ఈ చర్యలను ఇప్పటికే ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసీజే) ఆక్షేపించింది. దీన్ని జెనోసైడ్‌గా నిర్ధారించేందుకు అన్ని ఆధారాలున్నాయని చెప్పింది. అయితే ఈ మరణ మృదంగానికి, యుద్ధం దీర్ఘకాలం కొనసాగడానికి కారణాలను చెబుతూ 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' పేరిట యూఎన్ స్పెషల్ రిపోర్టర్ ఫ్రాన్సె స్కా అల్బనీస్ యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు నివేదిక సమర్పించింది. లాభాల కోసం కార్పొరేట్ కంపెనీలు చేసే దురాగతాలను మరోసారి ప్రపంచానికి తెలియజేసింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం వంటి ప్రసిద్ధ కంపెనీలు తమ ప్రయోజనాల కోసం గాజాలో జెనోసైడ్ కొనసాగేలా మద్దతుగా నిలుస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ సంస్థలు జెనోసైడ్, ఆక్యుపేషన్‌లో పాల్గొంటూ అంతర్జా తీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. గాజా సంఘర్షణలో 48కి పైగా కార్పొరేట్ సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటున్నట్లు 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' నివేదిక తెలిపింది. ఇందులో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం, పాలంటిర్ టెక్నాలజీస్, లాక్‌హీడ్ మార్టిన్, ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇండిస్టీస్ వంటి సంస్థలు ఉండడం గమనార్హం. ఈ నివేదిక ప్రకారం 2023 నుంచి టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్‌చేంజ్ 213 శాతం పెరిగి, 225.7 బిలియన్ డాలర్ల మార్కెట్ లాభాలను సాధించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐకు డిమాండ్ పెరగడంతో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు లాభాలు పొందుతున్నాయి. 2023 నుండి ఇజ్రాయిల్ సైనిక వ్యయం 65శాతం పెరిగి 46.5 బిలియన్ డాలర్లకు చేరడంతో ఆయుధ సంస్థలు సైతం లాభాల్లో నడుస్తున్నాయి. ఇజ్రాయిల్ సైన్యం గాజాలో నిఘా, టార్గెటింగ్ కోసం మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవలను వినియోగిస్తున్నది. 2023 అక్టోబర్ నుండి 2024 మార్చి వరకు, అజూర్ ఏఐ సేవల వినియోగం 64 రెట్లు, స్టోరేజ్ సేవలు 60 శాతం పెరిగినట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తున్నది. దీంతో 2025 మొదటి త్రైమాసికంలో మైక్రోసాఫ్ట్ 70 బిలియన్ డాలర్ల ఆదాయంతో 18 శాతం లాభాల పెరుగుదలను నమోదు చేసిందని ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదిక పేర్కొంది. ఇజ్రాయిల్ ప్రభుత్వానికి క్లౌడ్ సేవలు అందిస్తున్న గూగుల్ క్లౌడ్ 2024 చివరి త్రైమాసికంలో 12 బిలియన్ డాలర్ల ఆదాయంతో 30 శాతం పెరుగుదలను, అమెజాన్ వెబ్ సర్వీసెస్ 28 బిలియన్ డాలర్ల ఆదాయంతో 19 శాతం పెరుగుదలను సాధించాయని నివేదికలో పొందుపరిచింది. పాలంటీర్ టెక్నాలజీస్, ఐబీఎం వంటి కంపెనీలు సైతం వివిధ సేవలు అందిస్తూ లాభాలను ఆర్జిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండిస్టీస్ యుద్ధం కోసం ఇజ్రాయిల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేస్తూ గణనీయమైన లాభాలు ఆర్జిస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎల్బిట్ సిస్టమ్స్ లాభాలు 18.7 శాతం పెరిగాయి. ఎఫ్-35 ఫైటర్ జెట్లను సరఫరా చేసే లాక్‌హీడ్ మార్టిన్ సైతం లాభాల్లో ఉన్నది. గాజా, వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్ ఇళ్లు, మసీదులు, ఇతర మౌలిక సదుపాయాలను కూల్చి వేయడానికి క్యాటర్ పిల్లర్, వోల్వో వంటి కంపెనీలు భారీ యంత్రాలను సరఫరా చేస్తున్నాయి. బ్లాక్‌రాక్, వాన్‌గార్డ్ వంటి సంస్థలు.. మైక్రోసాఫ్ట్, అమెజాన్, పాలంటిర్, లాక్‌హీడ్ మార్టిన్‌లలో పెట్టుబడులు పెడుతూ ఈ విధ్వంసంలో పరోక్షంగా పాల్గొంటు న్నాయి. ఈ నివేదికను ఇజ్రాయిల్, అమెరికా తిరస్కరించాయి. ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ను తొలగిం చాలని యూఎస్ సెక్రెటరీ జనరల్‌ను కోరాయి. అయితే ఇజ్రాయిల్‌తో వ్యాపార సంబంధాలను నిలిపి వేయాలని కార్పొరేట్ కంపెనీలకు ఫ్రాన్సెస్కా అల్బనీస్ సూచించారు. బీడీఎస్ (బైకాట్, డివెస్ట్ మెంట్, శాంక్షన్స్) ద్వారా ఒత్తిడి తెచ్చేందుకు ఆయా కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తులను బహిష్కరిం చాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఉచిత యోగా శిక్షణ






మనగళం శ్రీశైలం : స్థానికులు మరియు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం ఈ రోజు (15.07.2025) చంద్రవతి కల్యాణ మండపములో నిర్వహించబడింది. రేపు (16.07.2025) కూడా ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుంది. వారంలో రెండు రోజులపాటు అనగా ప్రతీ మంగళ, బుధవారాలలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ నెల 1వ తేదీ నుంచి ఈ ఉచిత యోగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడ్డాయి. మనరాష్ట్రంతో పాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో యోగా శిక్షణను ఇచ్చిన ప్రముఖ యోగా గురువు యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం మరియు వారి బృందం, ఒంగోలువారు ఈ శిక్షణను ఇస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముందుగా యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలువారు మాట్లాడుతూ యోగాప్రాశస్త్యాన్ని వివరించారు. తరువాత సూక్ష్మవ్యాయమాన్ని చేయించారు. అందరిచేత అనంతరం మండూకాసనం, శశాంకాసనం, అర్ధ ఉష్ట్రాసనం, పూర్ణ ఉష్ణాసనం, త్రికోణాసనం, పాదహస్తాసనం, వజ్రాసనాలను యోగాచార్యులు సాధకులచేత వేయించడం జరిగింది. ఆయా ఆసనాల విశేషాలను, ప్రయోజనాలను వివరిస్తూ యోగాగురువులు ఈ ఆసనాలను చేయించారు. ఈనాటి శిక్షణా కార్యక్రమానికి మొత్తం 170 మందికి పైగా హాజరవ్వడం జరిగింది. ఆగమ పాఠశాల విద్యార్థులు, శివసేవకులు, స్థానికులు ఈ యోగాశిక్షణలో పాల్గొన్నారు. కాగా ఈ యోగాశిక్షణను స్థానికులు, యాత్రికులు వినియోగించుకోవాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అన్నారు. యోగసాధన శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో మంచిఫలితాన్నిస్తుందన్నారు.



## పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



మనగళం, జూపాడుబంగ్లా: పేదల ఆర్థికాభివృద్ధే కూటమి సర్కార్ లక్ష్యం అని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. జూపాడుబంగ్లా మండలం 80 బన్నూరు గ్రామంలో మంగళవారం డీసీసీ కమిటీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారన్నారు. ప్రజల సమస్యలు వారి వద్దకే వెళ్లి విని పరిష్కరించాలన్నదే మన కూటమి ప్రభుత్వం లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రమణారెడ్డి, గోపాల్ రెడ్డి, జంగాల పెద్దన్న, రవి కుమారు, రవికాంత్, నాగరత్నం, మహిళ నాయకురాలు ప్రసన్న, శాలు బాషా, రామ్మోహన్ రెడ్డి, దేవసహాయం, రసూల్, శంకర్ గౌడ్, గొల్ల శేఖర్, మహమ్మద్ బాషా, ఉస్మాన్, మహబూబ్ బాషా, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

మనగళం, నంద్యాల: సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల 17న ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో మంగళవారం ఏర్పాట్లను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి పరిశీలించారు. నందికొట్కూరు నియోజకవర్గం మండల పరిధిలోని మల్యాల హెచ్ఎన్ఎస్ఎస్ ఎత్తిపోతల పథకానికి సీఎం జల హారతి ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో మల్యాల పంప్ హౌస్ దగ్గర ఏర్పాట్లను నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యతో కలసి పరిశీలించారు. అదేవిధంగా అల్లూరు గ్రామంలో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి వివరాలపై చర్చించారు.





## బాట మారెమ్మ అవ్వను ఘనంగా సాగానంపిన కోడుమూరు గ్రామ పెద్దలు



మన గళం కోడుమూరు : కోడుమూరు పొలిమేర లో వచ్చిన బాట మారెమ్మ అవ్వను కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న ఆధ్వర్యంలో ఘనంగా సాగానంపడం జరిగింది. ముందుగా కోడుమూరు %ంఎ% కాలనీలో ఉన్న మారెమ్మ గుడిలో సర్పంచ్ భాగ్యరత్న, టిడిపి సీనియర్ నాయకులు హేమాద్రి రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఆంధ్రయ్య ఉప సర్పంచ్ మాధులు, వార్డు మెంబర్లు ప్రతాప్ రెడ్డి, విష్ణు, మోషన్న నాగేష్ పూజలు చేసి ఊరగింపుగా గ్రామ వీధుల గుండా గ్రామ పంచాయతీ కార్యాలయం మీదుగా వర్కూర్ శివారుల్లో ఉన్న బాట మారెమ్మ అవ్వను చేరుకొని భక్తి శ్రద్ధలతో, పూజారి ప్రమీలమ్మ ఆధ్వర్యంలో సర్పంచ్ భాగ్యరత్న హేమాద్రి రెడ్డి మధు సూదన్ రెడ్డి, ఎద్దుల మహేశ్వర రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు చేసి తధనంతరం బండారి రాజు పొట్టేలును భలి ఇచ్చి ఊరేగింపుగా కోడుమూరు పొలిమేరను దాటించి ప్యాలకుర్తి పొలిమేరలో వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎద్దుల మహేశ్వర రెడ్డి ఆంధ్రయ్య డప్పు కొట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్,కప్పట్రాల్ల లక్ష్మన్న ఫోటో రాజు, వెంగన్న గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## 17న సీఎం చంద్రబాబు పర్యటన



మనగళం, కర్నూలు కలెక్టరేట్: ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 17 వ తేదీన పర్యటిస్తారని, ఎయిర్పోర్ట్ లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సీఎం పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీన సీఎం ఢిల్లీ నుండి ఉదయం 11 గంటలకు కర్నూలు ఎయిర్పోర్ట్ కి చేరుకుంటారన్నారు. అనంతరం అక్కడ నుండి నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసిన తర్వాత పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారన్నారు. అనంతరం కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసి విజయవాడ విమానాశ్రయానికి వెళ్తారన్నారు. కర్నూలు ఎయిర్పోర్ట్ లో బందోబస్తు కు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అదనపు ఎస్పీని ఆదేశించారు. ప్రొటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని డీఆర్వో, కర్నూలు ఆర్డీఓ, ఓర్వకల్లు తహసీల్దార్ లను ఆదేశించారు. ఎయిర్పోర్ట్ లో సేఫ్ రూమ్, మెడికల్ టీమ్ లను, అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్ లను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఇంచార్జి డిఎమ్హెచ్ ఓ డా.భాస్కర్ రాజు , డిటిసి శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల సంఘంతో టీడీపీ బృందం సమావేశం

మనగళం, కర్నూలు: ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ఎన్నికల విధానంలో మార్పులు అవసరమని, ఓటర్ల జాబితా పారదర్శకతపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ తరుపున సూచనలు అందించామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. మంగళవారం ఢిల్లీలో తెలుగు దేశం పార్టీ బృందంతో కేంద్ర ఎన్నికల సంఘంతో ఎంపీ సమావేశమైయ్యారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అమలు అంశంపై లోతుగా చర్చించడం జరిగిందని ఎంపీ చెప్పారు. ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ఎన్నికల విధానాల్లో మార్పులు అవసరమని, అన్ని పార్టీ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్నికల సంఘానికి టీడీపీ నుంచి తెలియజేశామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, లోక్ సభ టీడీపీ పక్షనేత లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు దగ్గుమల్ల ప్రసాదరావు, కూన రవికుమార్, టి. జోష్నలు పాల్గొన్నారు.




## కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం చేయాలి



మనగళం, కర్నూలుసిటీ: వీధి దీపాలు మరమ్మతులు చేసే నగరపాలక కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు ఇప్పించి న్యాయం చేయాలని ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న కోరారు. ఈ మేరకు మంగళవారం కాంట్రాక్ట్ ఉద్యోగులతో కలిసి ఆయన మున్సిపల్ కమిషనర్ విశ్వనాథను కలిశారు. ఈ కార్మికులకు నాలుగు నెలల వేతనం అందలేదని బతుకన్న కమిషనర్ కు వివరించారు. స్పందించిన కమిషనర్ విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిటీ అధ్యక్షుడు ఆర్ ప్రతాప్, మున్సిపాల్ ఎంప్లాయీస్ నాయకుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లని నీళ్లు తాగుతున్నారా?



మనగళం : వేసవి ఆరంభంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అత్యవసరం అయితే తప్పా.. ఇళ్లలోంచి ఎవరూ బయటకు రాకూడదంటూ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తోంది.పగటి పూట మాత్రమే కాకుండా రాత్రి కూడా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇండియాతో పాటు ప్రస్తుతం మలేషియా, ఇండోనేషియా, సింగపూర్, ఇతర దేశాలు 'హీట్ వేవ్'ను ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే వైద్యులు ఎప్పుడుపడితే అప్పుడు చల్లని లేదా ఐస్ వాటర్ తాగడం మానుకోవాలని సూచిస్తున్నారు. వైద్యులు సూచిస్తున్న అంశాలేవో ఇప్పుడు చూద్దాం.. 1. ఉష్ణోగ్రత 40 డిగ్రీలకు చేరుకున్నప్పుడు ఐస్ వాటర్ తాగకూడదు. ఒకవేళ అలా చేస్తే మన శరీరంలోని చిన్న రక్తనాళాలు పగిలిపోయే అవకాశం ఉంది. కాగా, ఇటీవలే ఓ వ్యక్తి తీవ్రమైన ఎండలో తన స్నేహితుడి ఇంటికి వెళ్లాడు. వెళ్లి వెళ్లగానే తాను చల్లబడేందుకు నీళ్లతో కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోగా అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దీంతో ఇంట్లో వారు అతడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. 2. ఆరుబయట ఉష్ణోగ్రత 38 డిగ్రీలకు చేరుకున్నప్పుడు చల్లని నీళ్లు కాకుండా.. గోరువెచ్చని నీటిని కాస్త నెమ్మదిగా తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. అదేవిధంగా వ్యక్తి కాళ్లు, చేతులు వేడికి గురైనట్లయితే వెంటనే కడుక్కోవద్దని తెలిపారు. ఎండలో వెళ్లొచ్చాక స్నానం చేయాలనుకుంటే కనీసం అరగంటైనా వేచి ఉండాలని చెబుతున్నారు. 3. బాడీలో హీట్‌ను తగ్గించుకునేందుకు ఒకవేళ వెంటనే స్నానం చేస్తే.. దవడ గట్టిపడి, స్ట్రోక్ వచ్చే అవకాశం లేకపోలేదని డాక్టర్లు చెబుతున్నారు. 4. ఎండలో వెళ్లొచ్చి చన్నీళ్లు తాగితే.. మనిషి గుండెలోని సిరలు, రక్తనాళాలు చాలా ఇరుకుగా ఉంటాయని, ఏ క్షణమైనా స్ట్రోక్‌కు దారితీయవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా ఈ మండు వేసవిలో డీహైడ్రేషన్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుందాం. వైద్యుల విలువైన సలహాలు, సూచనలు పాటించి ప్రాణాలను కాపాడుకుందాం.

## కోకోనట్ వాటర్ ఈ సమయంలో తీసుకుంటే..



మనగళం : వేసవి కాలం మొదలైంది..ఉదయం 8 గంటలు నుంచే సూర్యుడు భగభగ మండుతున్నాడు. దీని వల్ల ప్రజలు వారి రోజువారీ పనులు కూడా చేసుకోలేకపోతున్నారు. చెమటలు పట్టి మన శరీరంలో ఉండే లవణాలు బయటకి పోతాయి. ఈ సమయంలో చల్లగా ఏదైనా తాగాలనిపిస్తుంది. కొందరు శీతల పానీయాలు, ఐస్ క్రీం లాంటివి తీసుకుంటారు. ఇవి తీసుకోవడం కొంతవరకే మంచిదే కానీ, కొత్త రోగాలను తెచ్చిపెడతాయి. వేసవి వచ్చిందంటే చాలా మంది బాగా అలసిపోతారు. ఎందుకంటే మన శరీరంలో ఉండే నీరు బయటకు పోతుంది. కాబట్టి, ఎక్కువ నీరు ఉన్న ఆహారాన్ని జ్యూస్‌లతో కలిపి తీసుకోవాలి. ఎండాకాలం ఎంత ఎండగా ఉన్నా శరీరంలో నీరు, లవణాలు క్రమం తప్పకుండా భర్తీ చేస్తే మారుతూ ఉంటే వేసవి కాలం ముగిసే వరకు ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవు. కాబట్టి, నీటి శాతం ఎక్కువ ఉండే ఆహారాలను, జ్యూస్ లను తీసుకోవాలి. చాలా మంది కోకోనట్ వాటర్ తీసుకుంటారు. అయితే, ఇది ఏ సమయంలో తీసుకోవాలో ఇక్కడ చూద్దాం.. నీరు ఎక్కువగా ఉండే ఆహారాలలో కొబ్బరి బొండం కూడా ఒకటి. ఈ ప్రకృతిలో చాలా ఆహారాలు కలుషితమవుతాయి, కానీ కొబ్బరి బొండం మాత్రమే చెట్టు నుంచి దొరుకుతుంది. అయితే, దీన్ని తాగడానికి కూడా ఒక సమయం ఉంటుంది. ఆ సమయంలో తీసుకుంటే.. అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి. నివేదికల ప్రకారం, కొబ్బరి బొండం ఉదయం 10 గంటలలోపు తాగాలి. ఇది మన శరీరంలో సెలైన్ వాటర్‌లా పని చేస్తుంది. అందుకే మనం అలసిపోయినప్పుడు కానీ, మోషన్స్ అయినప్పుడు కానీ కోకోనట్ వాటర్ తాగమని వైద్యులు చెబుతారు.

## పచ్చి కొత్తిమీర తింటే శరీరంలో ఏం జరుగుతుందో మీకు తెలుసా?

మనగళం : కొత్తిమీర వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. కొత్తిమీరను ఉపయోగించి ఎన్నో రకాల వంటలు తయారు చేస్తూ ఉంటారు. అలాగే ఎన్నో రకాల కూరల్లో లాస్ట్ లో చివరగా కొత్తిమీరను ఉపయోగిస్తూ ఉంటారు.ఇలా కొత్తిమీరను ఉపయోగించడం వల్ల అదే కూరకు రుచిని పెంచడంతోపాటు ఎన్నో రకాల ప్రయోజనాలను ఇస్తుంది. కాబట్టి కొత్తిమీరను తరచుగా తీసుకోవాలని వైద్యులు కూడా చెబుతూ ఉంటారు. అయితే కొందరు ఆహారం రూపంలో పచ్చి కొత్తిమీరను తీసుకుంటూ ఉంటారు. మరి అలా తీసుకుంటే ఏం జరుగుతుంది అలా తీసుకోవచ్చో లేదో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అలాగే పచ్చి కొత్తిమీరను తీసుకుంటే శరీరంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో కూడా ఇప్పుడు మనం తెలుసుకుందాం.. కాగా పచ్చి కొత్తిమీర తినటం వల్ల జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు పచ్చి కొత్తిమీరను తింటూ ఉంటే ఆ సమస్య త్వరగా తీరిపోతుంది. పచ్చి కొత్తిమీరను మజ్జిగలో కలిపి తాగడం వల్ల పొట్ట సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. మధుమేహం బాధితులకు పచ్చి కొత్తిమీర ఎంతో మేలు చేస్తుంది. రోజూ కాస్త పచ్చికొత్తిమీర తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. దీంతో రక్తంలో ఇన్సులిన్ పరిమాణం నియంత్రణలో ఉంటుంది. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గించడానికి కూడా కొత్తిమీర ఉపయోగపడుతుంది. ఫలితంగా గుండెపోటు సమస్యలు కూడా దరిచేరకుండా ఉంటాయి. పచ్చి కొత్తిమీరలో ఉండే మూలకం కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి సహాయపడుతుంది. పచ్చి కొత్తిమీరతో పాటుగా ధనియా వాటర్ ను కూడా కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేస్తుంది..పచ్చికొత్తిమీరతో కళ్ల ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. దీనిలో విటమిన్ – ఎ పుష్కలంగా ఉంటుంది. మన కళ్లను ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా సహాయపడుతుంది. పచ్చి కొత్తిమీర తినడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కంటిచూపు కూడా బాగా పెరుగుతుంది. అలాగే పచ్చి కొత్తిమీరలో ఉండే మూలకాలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా ఎంతగానో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మగవారితో పోలిస్తే ఆడవారికే మూత్ర సమస్యలు ఎక్కువగా ఉంటాయి.



## ఎండు కొబ్బరి అద్భుతమైన ప్రయోజనాలు



మనగళం : కొబ్బరి వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కూడా ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే కొందరు పచ్చి కొబ్బరి తింటే మరి కొందరు ఎండుకొబ్బరి తింటూ ఉంటారు.మీకు తెలుసా ఎండు కొబ్బరి వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఎండు కొబ్బరి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అంతేకాకుండా ప్రతిరోజు ఎండు కొబ్బరిని తినవచ్చు. మరి ఎండు కొబ్బరి వల్ల ఇంకా ఏ ఏ ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది.

## ఐరన్ కడాయిలో ఈ వంటకాలు వద్దు..



మనగళం : ఆరోగ్యంగా ఉండేందుకు సరైన ఆహారం తీసుకోవాలి. ఇంట్లో వండుకునే ఈ ఆహారం నాణ్యమనదిగా ఉండేలా చూసుకోవాలి. ఒకప్పుడు మట్టి పాత్రల్లో అన్నం, కూరతో పాటు వివిధ రకాల వంటలు చేసుకునేవారు.వీటిలో వండిన వాటిని తిని ఎంతో ఆరోగ్యంగా ఉన్నారు. రాను రాను పాత్రల వాడకం మారిపోయింది. ప్రస్తుతం స్టీల్ ఎక్కువగా వాడుతున్నారు. అయితే కొన్ని వంటకాల కోసం ప్రత్యేకంగా ఐరన్ పాత్రలను యూజ్ చేస్తున్నాయి. ఎక్కువగా స్పైసీ ఫుడ్ తో పాటు ఫ్రై ఫుడ్ చేసుకోవడానికి ఐరన్ కడాయిని వాడుతుంటారు. ఇందులో వండిన వాటిని తినడం వల్ల మేలు జరుగుతుంది. కానీ కొన్ని వంటకాలు మాత్రం అంత ప్రయోజనం కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐరన్ కడాయిలో చేసిన వంటలు తినడం వల్ల శరీరానికి పోషకాలు అందుతాయి. అందువల్ల చాలా మంది వీటికి ప్రాధాన్యత ఇస్తారు. కానీ కొన్ని వంటలు మాత్రం ప్రయోజనానికి బదులు నష్టాన్ని చేకూరుస్తాయి. వాటిలో అన్నం ఒకటి. అన్నంను ఐరన్ కడాయిలో వండడం వల్ల దీని నేచురాలిటీ కోల్పోతుంది. అలాగే ఇందులో ఉండే పోషకాలు కోల్పోతాయి. అంతేకాకుండా అన్నం రుచి మారుతుంది. ఐరన్ కడాయిలో టామోటా లేకుండా చూసుకోవాలి. టమాటాలో యాసిడ్ నేచుర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ల కర్రీ రుచి మారిపోతుంది.బీట్ రూట్ ఆరోగ్యానికి ఎంతో మేలు. దీనిని నేరుగా తినొచ్చు. కర్రీగా వండుకోవచ్చు. అయితే బీట్ రూట్ ను ఐరన్ కడాయిలో వండొద్దు. బీట్ రూట్ లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ల రియాక్టయి రంగు మారిపోతుంది. నేటికాలంలో పాస్తా తినడం ఫ్యాషన్ గా మారింది. అయితే దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ల రియాక్టయి టేస్ట్ కోల్పోతుంది. చేపల్లో ఐరన్ తో పాటు యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ల కడాయికి అతుక్కుపోతాయి. శనగపిండి, పెరుగుతో కలిపి కదిని తయారు చేస్తారు. ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిది. దీనిని ఐరన్ పాత్రలో చేయడం వల్ల రుచిని కోల్పోతుంది. ఆకుకూరల్లో ఆక్సాలిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. దీనిని ఐరన్ కడాయిలో వండడం వల్ రియాక్టయి రుచి మారుతుంది. దీంతో నిరాశ చెందుతారు. నిమ్మకాయలతో సంబందం ఉన్న పులిహోర వంటి పదార్థాలు సైతం ఐరన్ కడాయిలో చేయడం మానుకోవాలి. నిమ్మలో ఉండే గుణాలు ఐరన్ తో రియాక్టయి టేస్ట్ మారుతుంది.


## నల్లమచ్చలు ఉన్న అరటి పండ్లు విషపూరితమా?

మనగళం : అరటి పండును ఇష్టపడని వారు ఎవరు ఉంటారు చెప్పండి. తియ్యగా కాస్త తక్కువ ధరలో లభించే ఈ అరటి పండుకు ఫ్యాన్స్ కూడా ఎక్కువే. మరి ఈ అరటిపండుతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే అసలు వదలరు.ఇందులో ఉండే పీచు పదార్థం, పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ అరటి పండ్లు ఎన్నో రకాలుగా ఉంటాయట. ఇదిలా ఉంటే పచ్చుటి అరటి పండు మీద రవ్వంత నల్లటి మచ్చ ఉంటే తినవద్దు అంటారు. ఇది శరీరానికి హాని చేస్తుంది అని తెలుపుతారు.నిజంగానే ఈ మచ్చలు ఉన్న అరటి పండ్లను తినవద్దా? సహజ పోషకాలకు నిలువ అయిన అరటి పండ్లు త్వరగా అరుగుతాయి కూడా. అయితే ఎంత మాగితే అంత మచ్చలు పడతాయట ఈ పండ్ల మీద. అంతేకానీ ఇవి కుళ్లినవి, పనికి రానివి కావు అని తీసిపారేయకండి అంటున్నారు కొందరు. కేవలం ఎక్కువ మాగడం వల్ల మాత్రమే అరటిపండ్లపై మచ్చలు వస్తాయట. అవి హాని కలిగించేవి కావు. అరటి పండ్ల మీద ఏర్పడే నల్లని మచ్చలు టీఎన్ఎఫ్ ఫ్యాక్టరీ ని సూచిస్తాయట. అంటే ట్యూమర్ నికోటిన్



ఫ్యాక్టర్ అని చెబుతారు. ఇవి రక్తంలోని క్యాన్సర్ కణాలను నియంత్రించడంలో తోడ్పడతాయి. అయితే బాగా మక్కిన అరటిపండ్లలో చాలా ఆక్సిడెంట్లు ఉంటాయి అంటున్నారు నిపుణులు. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయట. అంతేకాదు ఎన్నో రకాల బ్యాక్టీరియాతో పోరాడే శక్తిని కూడా అందిస్తాయట. అరటి పండ్లు జీర్ణక్రియను వేగవంతం చేస్తూ పేగులను శుద్ధి చేయడంలో కూడా సహాయం చేస్తాయి. ఇందులో ఉండే పీచు పదార్థం వల్ల మలబద్ధకం సమస్య దూరం అవుతుంది. పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బీ6, మెగ్నీషియం, మాంగనీసు, రాగి, బయోటిన్ వంటివి అరటిపండ్లలో పుష్కలంగా దొరుకుతాయి. మరి ఇంకెందుకు ఆలస్యం ఎన్నో ప్రయోజనాలు చేకూర్చే అరటిపండును తినేసేయండి.

## గోర్లు పెంచుతున్నారా?



మనగళం : అమ్మాయిలకు గోర్లు పెంచుకోవాలి అని చాలా కోరికగా ఉంటుంది. ఈ ఇష్టం అబ్బాయిలకు కూడా ఉంటుంది. కొందరు ఒక వేలుకు అయినా పెంచుకుంటారు. చిటికెన వేలికి గోరును పెంచే అలవాటు ఎక్కువ మందిలో ఉంటుంది. ఇక అమ్మాయిలు పొడవు గోర్ల కోసం బ్యూటీ పార్లర్ లో ఎక్కువ ఖర్చు కూడా చేస్తున్నారు. గోర్ల పై పరిశోధనలు చేసిన శాస్త్రజ్ఞులు విస్తుపోయే విషయాలను తెలియజేశారు. అయితే మనిషి గోర్లలో 32 కంటే ఎక్కువ బ్యాక్టీరియాలు, 28 కంటే ఎక్కువ ఫంగస్ లు ఉంటాయట.పొడవాటి గోర్లలో స్టాఫ్ ఆరియస్ అనే బ్యాక్టీరియా ఉంటుందని అమెరికన్ యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ డీసీ కి చెందిన శాస్తవేత్తలు కనుగొన్నారు. దీని వల్ల చర్మ సంబంధ వ్యాధులు కూడా వస్తాయట. ఈ బ్యాక్టీరియాలు కేవలం గోరు కిందనే ఉంటాయట కూడా. ఇవి పెద్దగా హాని చేయవు కానీ.. రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో, గాయాలు అయిన వారికి మాత్రం తీవ్రమైన ప్రభావం చూపే ఆస్కారం ఉంటుంది అన్నారు. కొన్ని సార్లు బ్యాక్టీరియా వల్ల గోర్లలో చీము కారడం, రంగు మారడం వంటివి కనిపిస్తే ప్రమాదం అని గుర్తు పెట్టుకోండి. ఈ సమస్య నుంచి బయటపడాలి అంటే గోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గోర్లను శుభ్రంగా ఉంచుకోవడం కోసం ప్రతి రోజు సబ్బు తో రెండు సార్లు అయినా క్లీన్ చేసుకోవాలి. దీని వల్ల బ్యాక్టీరియా చేతుల్లోకి చేరకుండా ఉంటుందట. పొడవాటి గోర్లు పెంచుకోవడం ఇష్టమే అయినా క్రిముల విషయంలో జాగ్రత్త పాటించడం ముఖ్యం. ఇక అమ్మాయిలు గోర్ల రంగు వేస్తుంటే ముందుగానే క్లీన్ చేసుకోండి. మరి ఇంకెందుకు టెన్షన్ మీ గోర్లను నీట్ గా ఉంచుకుని అందంగా ఉండే వేళ్లను సొంతం చేసుకోండి.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# బన్నీతో రొమాన్స్ చేయనున్న ఐదుగురు భామలు






మనగళం : పుష్ప 2 తరువాత మరో బిగ్ ప్రాజెక్ట్‌ను లైన్‌లో పెట్టిన అల్లు అర్జున్, ఆ సినిమాలో గ్లామర్ డోస్ కూడా కాస్త గట్టిగానే ఉండేలా చూసుకుంటున్నారు. ఏకంగా నలుగురు హీరోయిన్ల బన్నీతో రొమాన్స్‌కు రెడీ అవుతున్నారన్న హింట్ ఇచ్చింది మూవీ టీమ్.. అయితే వాళ్ల క్యారెక్టర్స్ ఎలా ఉండబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజెంట్ ఏఏ 22 వర్క్‌లో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఆల్రెడీ ఈ సినిమాలో హీరోయిన్‌గా దీపిక పేరును అఫీషియల్‌గా ఎనౌన్స్ చేశారు. ప్యారలల్ వరల్డ్స్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో దీపిక డైనోసార్స్ కాలం నాటి పాత్రలో వారియర్‌గా కనిపించబోతున్నారు. అదే సమయంలో బన్నీతో రొమాంటిక్ సీన్స్ కూడా ఉంటాయన్న టాక్ వినిపిస్తోంది. తాజాగా ఏఏ 22 కాస్ట్‌లో మరో క్రేజీ నేమ్ ట్రెండ్ అవుతోంది. బన్నీతో రెండు బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించిన రష్మిక మందన్న ఏఏ 22తో హ్యాట్రిక్‌కు రెడీ అవుతున్నారన్నది టాలీవుడ్ సర్కిల్స్‌లో నయా ట్రెండింగ్ టాపిక్. అందుకే ఈ సినిమాతో ఈ కాంబో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ కొట్టడం ఖాయం అన్న కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు ఫ్యాన్స్. ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉంది. ఆ రోల్స్‌కు భాగ్యశ్రీ బోర్సే, మృణాల్ ఠాకూర్ పేర్లను పరిశీలిస్తోంది యూనిట్. ఈ లిస్ట్ చూస్తే ఏఏ 22లో గ్లామర్ డోస్ కాస్త గట్టిగానే కనిపిస్తోందంటున్నారు ఇండస్ట్రీ జనాలు. ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉంది. ఆ రోల్స్‌కు భాగ్యశ్రీ బోర్సే, మృణాల్ ఠాకూర్ పేర్లను పరిశీలిస్తోంది యూనిట్. ఈ లిస్ట్ చూస్తే ఏఏ 22లో గ్లామర్ డోస్ కాస్త గట్టిగానే కనిపిస్తోందంటున్నారు ఇండస్ట్రీ ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉంది. ఆ రోల్స్‌కు భాగ్యశ్రీ బోర్సే, మృణాల్ ఠాకూర్ పేర్లను పరిశీలిస్తోంది యూనిట్. ఈ లిస్ట్ చూస్తే ఏఏ 22లో గ్లామర్ డోస్ కాస్త గట్టిగానే కనిపిస్తోందంటున్నారు ఇండస్ట్రీ జనాలు. ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లకు కూడా స్కోప్ ఉంది. జనాలు.

# దుల్కర్‌కు జోడీగా పూజా హెగ్డే..?





మనగళం : బుట్టబొమ్మ పూజా హెగ్డేకు హిట్ అనేది పలకరించి దాదాపు అయిదేళ్లు కావస్తుంది. 'అల వైకుంఠపురం' తర్వాత ఆమెకు హిట్ లేదు. కానీ అవకాశాలు మాత్రం తలుపు తడుతూనే ఉన్నాయి. పూజా హెగ్డే అందమే అందుకు కారణం కావొచ్చు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తమిళ అగ్ర నటుడు విజయ్ చివరి చిత్రం 'జననాయగన్'లో హీరోయిన్‌గా నటిస్తున్నది. అలాగే లారెన్స్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న 'కాంచన 4' లోనూ ఈ బుట్టబొమ్మే కథానాయిక. రీసెంట్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ 'కూలీ' సినిమా స్పెషల్ సాంగ్‌లో కూడా పూజా నర్తించిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామను మరో అద్భుత అవకాశం వరించిందట. దుల్కర్ సల్మాన్ తెలుగులో ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నారు. నూతన దర్శకుడు హరి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో పూజా హెగ్డే కథానాయికగా ఎంపికైనట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే.. పూజా రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే.



# 'మిస్టర్ రెడ్డి' నిజ జీవిత ప్రేమకథ

మనగళం : స్వీయ నిర్మాణంలో టీఎన్‌ఆర్ (టి.నరసింహా రెడ్డి) హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'మిస్టర్ రెడ్డి'. వెంకట్ వోలాద్రి దర్శకుడు. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో, నిర్మాత టీఎన్‌ఆర్ మాట్లాడుతూ..తన జీవితంలో జరిగిన ప్రేమకథ ఇదని చెప్పారు. ఈ లవ్‌స్టోరీ చాలా కొత్తగా ఉంటుందని, భావోద్వేగాలతో పాటు వినోదప్రధానంగా మెప్పిస్తుందని దర్శకుడు వెంకట్ వోలాద్రి పేర్కొన్నారు. మహాదేవ్, అనుపమప్రకాష్, దీప్తి శ్రీరంగం, భాస్కర్, మల్లికార్జున్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కె.ఎన్.భూషణ్, సంగీతం: కేఎస్‌ఆర్ మ్యూజికల్, రచన-దర్శకత్వం: వెంకట్ రెడ్డి వోలాద్రి.

# తొలిసారి టాలీవుడ్ తెరపై మెరిసిన తార ప్రీతి ముకుందన్..!



'కన్నప్ప' సినిమాతో తొలిసారి టాలీవుడ్ తెరపై మెరిసిన తార ప్రీతి ముకుందన్. 'కన్నప్ప'ను వీక్షించిన యువతరం ప్రీతి ముకుందన్ అందచందాల గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. ఓ విధంగా ఈ తమిళ సోయగం ఆ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పొచ్చు. 'కన్నప్ప'లో ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు ప్రీతి ముకుందన్. 'కన్నప్ప' ఓ అరుదైన అవకాశం. అదృష్టం కొద్దీ వచ్చిన అవకాశం అది. ఈ సినిమాలో ప్రభాస్‌తో కలిసి నటించడం ఎప్పటికీ మరిచిపోలేని అనుభవం. ఆయన చాలా స్వీట్ పర్సన్. ఆయన ఎక్కడుంటే అక్కడ పాజిటివిటీ ఉంటుంది. ఆ ప్రత్యేకత స్క్రీన్‌పై కూడా కనిపిస్తుంది. పాన్‌ఇండియా సూపర్‌స్టార్ అయినా.. ఎక్కడా ఆ భేషజం ఆయనలో కనిపించదు. సెట్‌లో అందర్నీ గౌరవిస్తారాయన. ఎవర్నీ చిన్నచూపు చూడరు.' అంటూ చెప్పుకొచ్చింది ప్రీతి ముకుందన్.




# సైజ్‌జీరోకు కొత్త డెఫినేషన్ కరీనా కపూర్..!

మనగళం : వయసు మీద పడినా కానీ స్లిమ్‌గా, గ్లామర్‌గా కనిపించాలనుకుంటారు సినీతారలు. సైజ్ జీరో ట్యాగ్ కోసం తపన పడుతుంటారు. అలా కనిపిస్తేనే ఈ పోటీ ప్రపంచంలో ఎక్కువ కాలం ఇండస్ట్రీలో నిలబడగలుగుతారు. ఈ విషయంలో ఏ పరిశ్రమకు చెందిన హీరోయిన్ అయినా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. అది బాలీవుడ్‌లో ఇంకాస్త ఎక్కువ. అలా బీటౌన్‌లో సైజ్‌జీరోకు కొత్త డెఫినేషన్ ఇచ్చారు కథానాయిక కరీనా కపూర్. ఆమె ఒక ఫిట్‌నెస్ ఫ్రీక్. 2008 నుంచి ఆమెకు డైటీషియన్‌గా వ్యవహరిస్తున్న రుజుత దివికర్ ఆ సీక్రెట్‌ను బయటపెట్టారు. 40 ఏళ్ల వయసు, ఇద్దరి పిల్లలకు తల్లయినా ఆమె ఇప్పటికీ నాజుగ్గానే కనిపిస్తున్నారు. దాని వెనకున్న రహస్యాన్ని చెప్పుకొచ్చారు. 18ఏళ్లగా కరీనా ఒకే రకమైన ఆహార నియమాలు పాటిస్తున్నారని చెప్పారు."కరీనా డే డ్రైఫ్రూట్స్‌తో మొదలవుతుంది. రాత్రంతా నానబెట్టిన బాదం, కిస్‌మిస్, అంజీరా తీసుకుంటారు. పొద్దునే వర్కవుట్స్ తర్వాత అల్పాహారంగా పరాటా లేదా పోహా ఎక్కువగా తింటారు. భోజన సమయం వరకు మంచి నీళ్లు తాగుతారు. మధ్యాహ్నం లంచ్‌లో అన్నం, పప్పు ఉండాల్సిందే. సాయంత్రం చీజ్ టోస్ట్ తింటారు. దీనితో పాటు, కాలాన్ని బట్టి లభించే ఫ్రెష్ ఫ్రూట్స్ తింటారు. వేసవిలో ఎక్కువగా మామిడి పండ్లు నేరుగా లేదా మిల్క్ షేక్ రూపంలో తీసుకుంటారు. ఇక రాత్రి భోజనం నెయ్యితో చేసిన కిచిడీ లేదా పులావ్ తింటారు. షూటింగ్‌లో సమయంలో ఈ మెనూలో కొన్ని మార్పులు ఉంటాయి. అక్కడ మాత్రం అన్నం, పప్పు తో సరిపెట్టుకుంటారు. షూటింగ్ లేని రోజుల్లో ఇంట్లో చేసే రోటీ, కూర ఉండాల్సిందే. కరీనా వారంలో ఐదు రోజులు నెయ్యితో చేసిన కిచిడీ తినేందుకు ఆసక్తి చూపుతారు" అని దివికర్ పంచుకున్నారు. ఇదే విషయంపై కరీనా కూడా స్పందించారు. 10-15 రోజులు అదే పప్పు, అన్నం, పెరుగన్నం చేసి తన ఇంట్లో పనిచేసే వంటమనిషి విసిగిపోతాడని తెలిపింది. 'మేడమ్.. ఇక నేను ఏ వంట చేయాలి' అంటాడు. నాకు మాత్రం రోజూ అదే తిన్నా ఏమాత్రం విసుగురాదు. సాయంత్రం ఆరు గంటలకే డిన్నర్ అయిపోతుంది. రాత్రి 9.30 గంటలకు నిద్ర పోవాల్సిందే. ప్రపంచం నిద్రలేవక ముందే నా వర్కవుట్స్ పూర్తవుతాయి. వీటి వల్ల నా స్నేహితులు కూడా నన్ను నైట్ పార్టీలకు పిలవడం మానేశారు. నా శరీరాకృతి చూసి, నేను ఎక్కువగా క్వినోవా తీసుకుంటానన్న ప్రచారం ఉంది. అందులో నిజం లేదు" అని కరీనా చెప్పుకొచ్చింది.



# మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న విశాల్..!

మనగళం : సంక్రాంతికి విడుదలైన మదగజరాజాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు విశాల్. అతను హీరోగా తాజాగా సూపర్ గుడ్ ఫిలిమ్స్ అధినేత ఆర్.బి. చౌదరి కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. ప్రముఖ కథానాయకుడు విశాల్ హీరోగా 35వ చిత్రం మొదలైంది. దీనిని సీనియర్ నిర్మాత ఆర్.బి. చౌదరి తన సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్ లో నిర్మిస్తుండటం విశేషం. 1990లో 'పుదు వసంతం' తో సూపర్ గుడ్ ఫిలిమ్స్ సంస్థ మొదలైంది. అప్పటి నుండి ఇప్పటి వరకూ ఆర్. బి. చౌదరి 98 చిత్రాలు నిర్మించారు. ఆయన బ్యానర్ నుండి వస్తున్న 99వ చిత్రం ఇది. విశాల్ హీరోగా ఆర్.బి. చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమంలో జులై 14 ఉదయం అట్టహాసంగా చెన్నయ్ లో జరిగాయి. దర్శకుడు వెట్రిమారన్, శరవణ సుబ్బయ్య, మణిమారన్, వెంకట్ మోహన్, శరవణన్ దీనికి హాజరయ్యారు. అలానే హీరోలు కార్తీ, జీవా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సినిమాకు రవి అరసు దర్శకత్వం వహిస్తున్నారు. విశాల్, రవి అరసు కాంబోలో వస్తున్న తొలి చిత్రం ఇది. ఈ సినిమాలో దుషార విజయన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ యేడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'మదగజరాజా'కు రిచర్డ్ ఎం. నాథన్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించారు. ఆయనే ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నారు. అలానే విశాల్ 'మార్క్ ఆంటోనీ'కి సంగీతం అందించిన జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ తాజా చిత్రానికి స్వరాలు విజయన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ యేడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'మదగజరాజా'కు రిచర్డ్ ఎం. నాథన్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరించారు. ఆయనే ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నారు. అలానే విశాల్ 'మార్క్ ఆంటోనీ'కి సంగీతం అందించిన జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ తాజా చిత్రానికి స్వరాలు సమకూర్చుతున్నారు. తంబి రామయ్య, అర్జై ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సినిమా షూటింగ్ చెన్నయ్ లోనే జరుగునుంది. సింగిల్ షెడ్యూల్ లో 45 రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేస్తామని దర్శక నిర్మాతలు తెలిపారు.

# క్రికెట్ రూల్స్‌లో మార్పులు తేవాలి



మనగళం : క్రికెట్ రూల్స్‌లో మార్పులు తీసుకురావాలని భారత మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే డిమాండ్ చేశారు. సలైవా వాడకంపై నిషేధాన్ని ఎత్తివేయాలని, డ్యూక్ బంతి నాణ్యతను మెరుగుపరచాలని ఐసీసీకి సిఫారసు చేరశారు. ప్రస్తుతం ఇంగ్లండ్-భారత్ మధ్య టెస్ట్ సిరీస్ జరుగుతుండగా.. డ్యూక్ బంతిపై వివాదం తలెత్తింది. ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌తో కుంబ్లే మాట్లాడుతూ.. 'బంతి మృదువుగా మారడం లేదంటే మార్చాల్సిర్నొ చెప్పాడు. ఎందుకంటే చాలా తరుచుగా లయను కోల్పోతుంది. ఇందు కోసం ఏదైనా చేయాలి. బంతి పది ఓవర్లు నిలబడకపోతే బంతిని తరుచుగా మార్చడం సరికాదు. క్రికెట్‌కు మాత్రమే కాదు బంతికి కూడా' అని పేర్కొన్నారు. పది ఓవర్ల మ్యాచ్ తర్వాత బంతిని మార్చడంపై టీమిండియా ప్లేయర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లార్డ్స్‌లో జరుగుతు మూడో టెస్ట్ మ్యాచ్ రెండోరోజు ఉదయం సెషన్‌లో రెండుసార్లు బంతిని మార్చారు. కేవలం పది ఓవర్ల ఆట తర్వాత బంతిని మార్చడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో మాజీ కెప్టెన్ మాట్లాడుతూ గతంలోని తయారీ ప్రమాణాల మేరకు బంతిని తీసుకురావడం ఓ పరిష్కారం కావొచ్చని పేర్కొన్నారు. డ్యూక్ బంతి పాత వెర్షన్‌ను పునరుద్ధరించాలనే డిమాండ్‌కు మద్దతు తెలిపారు. ఐదేళ్ల కిందట అందుబాటులో ఉన్నదాన్ని తిరిగి తీసుకురావడం న్యాయమని తాను భావిస్తున్నానని మాజీ హెడ్‌కోచ్ తెలిపాడు. లాలాజల వాడకంపై నిషేధాన్ని ఎత్తివేయాలని కుంబ్లే డిమాండ్ చేశారు. బంతిని మెరుస్తూ లాలాజలం వాడకంపై నిషేధాన్ని ఎత్తివేయాలని కుంబ్లే ఐసీసీని కోరారు. ఇది బౌలర్లకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బంతిని మెరిసేలా చేయడం, రివర్స్ స్వింగ్ రాబట్టవచ్చని మాజీ కెప్టెన్ తెలిపాడు.

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్ వేలం షురూ..!







మనగళం : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నయా సీజన్‌కు ముందు వేలం ప్రక్రియ షురూ అయింది. విశాఖపట్నం హెూటల్ రాడిసన్ బ్లూలో ఆక్షన్ జరుగుతోంది. ఈసారి వేలంలో ఏకంగా 520 మంది ఆటగాళ్లు అదృష్టం పరీక్షించుకుంటున్నారు. ఆల్‌రౌండర్ల కోసం ఫ్రాంచైజీలు తీవ్రంగా పోటీపడుతున్నాయి. వేలంలో ఆల్‌రౌండర్లు జాక్‌పాట్ కొడుతున్నారు. పైలా అవినాష్‌ను రూ.11.5 లక్షలకు రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్టు దక్కించుకుంది. పీవీ సత్యానారాయణ రాజును రూ.9.8 లక్షలకు సొంతం చేసుకుంది భీమవరం బుల్స్ టీమ్.

ఆల్‌రౌండర్లకు అదిరిపోయే ధర.. : త్రిపురాన విజయ్‌ను రూ. 7.55 లక్షలు పెట్టి దక్కించుకుంది సింహాద్రి వైజాగ్ లయన్స్. సౌరభ్ కుమార్‌ను రూ.8.80 లక్షలకు సొంతం చేసుకుంది తుంగభద్ర వారియర్స్ జట్టు. యర్రా పృథ్వీరాజ్‌ను రూ.8.05 లక్షల ధరకు దక్కించుకుంది విజయవాడ సన్ షైనర్స్. జి.మనీష్ రూ.3.45 లక్షల ధర పలికాడు. అతడ్ని కాకినాడ కింగ్స్ జట్టు కొనుక్కుంది. పి.గిరినాథ్ రెడ్డి రూ.10.05 లక్షల ధర పలికాడు. అతడ్ని రాయలసీమ రాయల్స్ టీమ్ సొంతం చేసుకుంది. ఎమ్.ధీరజ్ కుమార్‌ను రూ.6.05 లక్షలకు దక్కించుకుంది విజయవాడ సన్ షైనర్స్. పి.తపస్వీని రూ.5.30 లక్షల్న పోసి తమ జట్టులోకి తెచ్చుకుంది కాకినాడ కింగ్స్. కాగా, ఏపీఎల్ సీజన్-4లో అమరావతి రాయల్స్, విజయవాడ సన్ షైనర్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, తుంగభద్ర వారియర్స్, సింహాద్రి వైజాగ్ వారియర్స్, కాకినాడ కింగ్స్, భీమవరం బుల్స్.. ఇలా 7 జట్లు పాల్గొంటున్నాయి. ఐపీఎల్ తరహాలో ప్లేయర్ల ఆక్షన్‌ను నిర్వహిస్తున్నారు.

# మహిళల చెస్ ప్రపంచకప్ ప్రిక్వార్టర్స్‌లో హంపి, దివ్య

మనగళం : ప్రతిష్టాత్మక మహిళల చెస్ ప్రపంచకప్‌లో భారత గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, దివ్యా దేశ్‌ముఖ్ ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. తద్వారా క్యాండిడేట్స్ టోర్నీ అర్హత మరింత చేరవయ్యారు. సోమవారం జరిగిన పోరులో హంపి 44 ఎత్తుల్లో పోలండ్‌కు చెందిన క్లాడియా కులోన్‌పై అద్భుత విజయం సాధించింది. నల్లపావులతో బరిలోకి దిగిన హంపి.. ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. పోలాండ్ ప్లేయర్ తప్పిదాన్ని తనకు అనుకూలంగా మలుచుకుంటూ హంపి గెలిచి ముందంజ వేసింది. గేమ్ 32వ ఎత్తులో కులోన్ వైట్ పాన్‌ను జీ5లోకి ఎత్తు వేయడం ద్వారా హంపికి అవకాశం కల్పించింది. ప్రిక్వార్టర్స్‌లో అలెగ్జాండ్రా కొస్తెనుక్ లేదా మెరీ అర్బాడ్జ్‌తో హంపి తలపడుతుంది. మరోవైపు తీయోడెరా ఇంజాక్(సెర్బియా)తో పోరును దివ్యాదేశ్‌ముఖ్ డ్రా చేసుకుంది. కత్రెయనా లాగ్నో చేతిలో వంతికా అగర్వాల్ ఓటమిపాలైంది. హారికా ద్రోణవల్లి, వైశాలి తమ ప్రత్యర్థులతో గేమ్‌లను డ్రా చేసుకున్నారు.



# నేటి నుంచి జపాన్ ఓపెన్

మనగళం : భారత బ్యాడ్మింటన్ స్టార్ ద్వయం సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి టైటిల్ వేటకు సిద్ధమయ్యారు. మంగళవారం నుంచి మొదలుకానున్న జపాన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 15వ ర్యాంక్‌లో కొనసాగుతున్న సాత్విక్,చిరాగ్ జోడీ ఈ సీజన్‌లో మూడు టోర్నీల్లో సెమీస్‌కు చేరుకుంది. గత నెలలో జరిగిన ఇండోనేషియా ఓపెన్ క్వార్టర్స్‌లో తమ పోరాటాన్ని ముగించింది. అయితే గాయం నుంచి తేరుకుని పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్న ఈ జోడీ తమ తొలి పోరులో కొరియా ద్వయం కాంగ్ మిన్ హుక్, కి డాంగ్ జుతో తలపడుతుంది. మరోవైపు పేలవ ప్రదర్శనతో విఫలమవుతూ వస్తున్న యువ షట్లర్ లక్ష్యసేన్ ఈసారైనా సత్తాచాటాలని చూస్తున్నాడు. ఆల్‌ఇంగ్లండ్ టోర్నీలో క్వార్టర్స్ ప్రదర్శన తర్వాత తేలిపోయిన లక్ష్యసేన్ జపాన్ ఓపెన్‌లో రాణించాలన్న పట్టుదలతో ఉన్నాడు. మరోవైపు ఇటీవలే 30వ పడిలోకి ప్రవేశించిన పీవీ సింధు పేలవ ప్రస్థానం కొనసాగుతూనే ఉన్నది. వీరికి తోడు ఉన్నతి హుడా, అనుపమ ఉపాధ్యాయ, హరిహరణ్, రుబాన్‌కుమార్ బరిలో దిగనున్నారు.



# సిరాజ్‌కు ఐసీసీ షాక్..!




మనగళం : టీమిండియా పేసర్ మహ్మద్ సిరాజ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. లార్డ్స్ టెస్ట్ ఐదో రోజు ఆటకు ముందు అతడికి షాక్ ఇచ్చింది ఐసీసీ. అసలేం జరిగిందంటే.. లార్డ్స్ టెస్ట్ ఊహించిన దాని కంటే మరింత ఆసక్తికరంగా సాగుతోంది. రెండు జట్లు ఢీ అంటే ఢీ అంటుండటంతో సెషన్ సెషన్‌కూ ఆధిపత్యం మారుతూ పోతోంది. నాలుగో రోజు ఆటలో అటు ఇంగ్లండ్, ఇటు భారత్ నువ్వానేనా అంటూ పోరాడటంతో మ్యాచ్ రసకందాయంలో పడింది. అయితే ఓవరాల్‌గా చూసుకుంటే ఆతిథ్య జట్టుదే కాస్త పైచేయిగా కనిపిస్తోంది. ఐదో రోజు ఆట తొలి గంటలో ఎవరు బాగా ఆడితే వాళ్ల వైపే ఫలితం మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయి. ఈ తరుణంలో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అసలేం జరిగిందంటే.. కొంపముంచిన దూకుడు.. : టీమిండియా ఏస్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు ఊహించని షాక్ తగిలింది. అతడికి జరిమానా విధించారు మ్యాచ్ రిఫరీ. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్‌లోని లెవల్ 1 నిబంధనను అతిక్రమించినందుకు సిరాజ్ మ్యాచ్ ఫీజులో నుంచి 15 శాతం కోత విధించారు. 'బ్యాటర్‌తో మాట్లాడిన తీరు, వాడిన భాష, చేష్టలు సరిగ్గా లేవు. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇంత దూకుడుగా స్పందించొద్దు. అందుకే జరిమానా విధించాం' అని మ్యాచ్ అధికారులు తెలిపారు.

# ఆర్చర్ కోలుకోలేని దెబ్బ..! టీమిండియాకు షాక్..?

మనగళం : లార్డ్స్ టెస్ట్ ఐదో రోజు ఆరంభంలోనే భారత్‌కు గట్టి షాక్ తగిలింది. ఇంగ్లండ్ ప్రధాన పేసర్ జోఫ్రా ఆర్చర్ టీమిండియాను కోలుకోలేని దెబ్బ తీశాడు. మ్యాచ్ గెలిపిస్తాడని అనుకున్న వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ (9) ఆట ఆరంభంలోనే ఔట్ అయ్యాడు. రెండు బౌండరీలతో మంచి టచ్‌లో కనిపించిన రిషబ్‌ను స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వెనక్కి పంపించాడు. గుడ్ లెంగ్త్‌లో పడిన బంతి ఒక్కసారిగా ఆఫ్ స్టంప్ అవతలి నుంచి లోపలకు దూసుకొచ్చింది. బంతిని డిఫెన్స్ చేసేందుకు పంత్ ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. యాంగిల్ నుంచి లోపలకు వచ్చిన బంతి అతడి బ్యాట్‌ను దాటుకొని వెళ్లి స్టంప్స్‌ను చెల్లాచెదురు చేసేసింది. దీంతో పంత్ నిరాశగా క్రీజును వీడాడు.

క్యూ కట్టారు.. : ఔట్ అయ్యాక పంత్ పెవిలియన్ వైపు నడక సాగించాడు. అయితే ఆర్చర్ అతడ్ని వెంబడించి ఏదో కామెంట్ చేశాడు. అయినా టీమిండియా వైస్ కెప్టెన్ స్పందించలేదు. అతడు సైలెంట్‌గా నడుచుకుంటూ డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళ్లిపోయాడు. పంత్ ఔట్ అయిన కాసేపటికే భారత్ మరో 2 వికెట్లు కోల్పోయింది. కేఎల్ రాహుల్ (39)ను బెన్ స్టోక్స్ వెనక్కి పంపించాడు. వాషింగ్టన్ సుందర్ (0)ను ఆర్చర్ ఔట్ చేశాడు. ఇలా 11 పరుగుల వ్యవధిలో 3 వికెట్లు కోల్పోయింది టీమిండియా. మెన్ ఇన్ బ్లూ విజయానికి ఇంకా 111 పరుగులు కావాలి. క్రీజులో ఉన్న జడేజా (8 నాటౌట్), నితీష్ రెడ్డి (0 నాటౌట్) చివరి వరకు నిలబడి మ్యాచ్‌ను ముగించాలి. వీరిలో ఒక్కరు ఔట్ అయినా టెయిలెండర్లు నిలబడే పరిస్థితులు కనిపించడం లేదు. కాబట్టి మ్యాచ్‌ను ఫినిష్ చేయాల్సిన బాధ్యత ఇద్దరి మీదే ఉంది.



# ఎంత ఆపినా ఆగకుండా.. ప్లేయర్లను చితకబాదిన కోచ్..!

మనగళం : క్రీడల్లో ఆటగాళ్ల మధ్య ఘర్షణలు జరగడం సర్వసాధారణమే. ప్లేయర్లు పొల్లు పొల్లు కొట్టుకోవడం కామనే. కానీ ఆటగాళ్లను కోచ్ కొట్టిన సందర్భాలు చాలా తక్కువ. అలాంటి ఘటన క్లబ్ వరల్డ్ కప్ ఫైనల్‌లో చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే.. క్రీడల్లో కొట్లాటలు కామనే. అందునా ఫుట్‌బాల్, రగ్బీ, కబడ్డీ, బాక్సింగ్, కరాటే లాంటి కాంటాక్ట్ గేమ్స్‌లో ఇదీ మరీ ఎక్కువ. ఫుట్‌బాల్‌లో దీన్ని ఎక్కువగా చూస్తుంటాం. మ్యాచ్ కీలక దశలో ఉన్న సమయంలో బంతిపై పట్టు కోసం ఆటగాళ్లు తోసుకోవడాలు, ఒకరి మీదకు ఒకరు దూసుకెళ్లడం లాంటివి కామన్. ఒక్కోసారి ఇవి శ్రుతిమించి ఆటగాళ్లు పొల్లు పొల్లు కొట్టుకోవడం లాంటివి కూడా జరుగుతుంటాయి. అయితే ఇందుకు భిన్నంగా ఓ కోచ్ ప్లేయర్లపై గొడవకు దిగాడు. ఎంతమంది ఆపుతున్నా ఆగకుండా అతడ్ని కొట్టాడు. ఈ ఘటన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ ఫైనల్‌లో చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే..

గొడవ ఆపుతాడనుకుంటే.. : క్లబ్ వరల్డ్ కప్‌లో భాగంగా పారిస్ సెయింట్ జర్మన్ ఎఫ్‌సీ-చెల్సియా జట్లకు మధ్య సోమవారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఇందులో 3-0 తేడాతో గెలిచిన చెల్సియా కప్‌ను సగర్వంగా అందుకుంది. అయితే ఈ ట్రోఫీ కంటే కూడా మ్యాచ్‌లో జరిగిన గొడవ గురించే ఇప్పుడు జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత పీఎస్‌జీ-చెల్సియా జట్ల ఆటగాళ్ల నడుమ గొడవ జరిగింది. ఇందులో పారిస్ సెయింట్ ఎఫ్‌సీ కోచ్ లూయిస్ ఎన్రిక్ జోక్యం చేసుకున్నాడు. గొడవ సద్దుమణిగేలా చేస్తాడేమో అనుకుంటే.. చెల్సియా జట్టు ఆటగాళ్లపై దాడికి దిగాడు లూయిస్. నా తప్పు లేదు.. : అపోజిషన్ టీమ్ స్ట్రైకర్ జావో పెడ్రోను చితకబాదాడు లూయిస్ ఎన్రిక్. దీంతో అతడు వెంటనే కింద పడిపోయాడు. ఆ తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు ఒకరిపై ఒకరు దాడికి దిగారు. దీనికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కోచ్ అంటే ఇలాగేనా ఉండేది అంటూ లూయిస్ ఎన్రిక్‌పై నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. కాగా, గొడవను ఆపేందుకే తాను అక్కడికి వెళ్లానంటూ ఈ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రయత్నించాడు పారిస్ ఎఫ్‌సీ కోచ్.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310